http://www.agnidharanews.com
# అగ్నిధార
నిజాల నిప్పు కణిక
ఆదివారం 13 ఏప్రిల్ 2025
పేజీలు : 5   వెల : 5/-
Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు
సెల్ : 80088 17828

# ఏపిలో ఇంటర్ ఫలితాలు విడుదల



- ప్రథమంలో 70..ద్వితీయలో 83శాతం ఉత్తీర్ణత
- ఫస్టియర్‌లో 85శాతం..సెకండియర్‌లో 93శాతంతో కృష్ణ ఫస్ట్
- 71శాతంతో ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయి
- సోషల్ మీడియా వేదికగా మంత్రి లోకేశ్ ఫలితాలు విడుదల

అమరావతి,ఏప్రిల్12

ఏపీ ఇంటర్ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో 83 శాతం ఉత్తీర్ణత నమోద్కెంది. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది నమోద్కెందని పేర్కొన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇంటర్‌లో మంచి ఫలితాలు వచ్చేందుకు అధ్యాపకులు, సిబ్బంది కృషి చేశారని కొనియాడారు. ఇంటర్ తొలి ఏడాది ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు అగ్రస్థానం దక్కింది. రెండో ఏడాది ఫలితాల్లో

-మిగతా2లో

## జమిలి ఎన్నికలతో
# దేశానికి మేలు

- ఎన్నికల ఖర్చు భారీగా తగ్గించుకోవచ్చు
- గతంలో ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి
- కేవలం రాజకీయ కోణంతోనే జమిలిపై వ్యతిరేకత
- రాజకీయాల్లో భాషను జాగ్రత్తగా వాడాలి
- తిరుపతిలో ఒకేదేశం-ఒకే ఎన్నిక సదస్సులో వెంకయ్య



తిరుపతి,ఏప్రిల్12:

జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఒకప్పుడు ఎన్నికలన్నీ కలిసే జరిగాయన్న విషయం మరచి మాట్లాడుతున్నారని అన్నారు. కలసి ఎన్నికలు జరగడం దేశానికి మంచిదన్నారు. తిరుపతిలో 'ఒకే దేశం- ఒకే ఎన్నిక'

-మిగతా2లో

# నేను జర్నలిస్టుగా పనిచేశా..!

- సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ
- "బహుముఖ ప్రజ్ఞాశాలి" విభాగంలో షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషాకు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు
- జర్నలిస్ట్ కెపికె అవార్డుతో పాటు నగదు పురస్కారం
- జర్నలిస్టులకు భాషపై పట్టు ముఖ్యం
- ఇతరులకు నష్టం కలిగించే వార్తలను సరిచూసుకోవాలి
- జర్నలిస్టు సంఘాలు ఎక్కువయ్యాయి - విలువలు తగ్గాయి
- ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంపై ఆవేదన
- విషయ పరిజ్ఞానం లేకుండా వార్తలను ప్రసారం చేయొద్దు
- కన్నుల పండుగగా సాగిన ఉత్తమ జర్నలిస్టు అవార్డులు - 2025 ఉగాది పురస్కారాలు



వివరాలు 2లో..

## కాంగ్రెస్ పాలనతో ప్రజల ...
# జీవనంలో మార్పు



- ప్రజలకు చేయూతను ఇచ్చేలా పథకాల అమలు
- ట్వీట్ చేసిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్12 :

తెలంగాణలో పాలన మారిన కొద్ది నెలల లోపే, సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ ద్వారా ప్రకటించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అత్యల్ప ద్రవ్యోల్బణం కలిగిన రాష్ట్రంగా మారడం ప్రజల ప్రభుత్వ విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్రంగా ద్రవ్యోల్బణ భారం ఎదుర్కొనాల్సి వచ్చిందని, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన సందర్భాలు తరచూ చూశామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, సాధారణ ప్రజానీకాన్ని కేంద్రీకరించి అమలు చేస్తున్న విధానాలు తక్షణ ఉపశమనం కలిగించాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపేర్కొన్న పలు కీలక కార్యక్రమాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడం సాధ్యమైంది. గ్యాస్ సిలిండర్ ధరలు దేశవ్యాప్తంగా పెరుగుతున్న సమయంలో, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వినూత్నంగా నిలిచింది. ఇళ్లకు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఇవ్వడం ద్వారా మధ్య తరగతి మరియు పేద కుటుంబాలకు భారం తగ్గింది. ఆరోగ్య సంరక్షణలో అద్భుతమైన పరిష్కారంగా, సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులను భరించే అవకాశం. ఇప్పటికే ఉన్న రేషన్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, అధిక నాణ్యత కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా పోషకాహార భద్రతను పెంచారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ టీ-÷%-%వట్ చివర్లో, 'ఇది మార్పు..!! ఇది ప్రజల ప్రభుత్వం..!!' అంటూ తన ప్రభుత్వ తీరును గర్వంగా ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గ విధంగా చర్యలు తీసుకుంటామని, ఇది సరళమైన హామీ కాదని - అమలులోనే చూపిస్తున్నామని తెలిపారు.

# ప్రైవేట్ పరం కాకుండా 400 ఎకరాలు కాపాడాం

- కంచె గచ్చిబౌలి భూములపై దుష్ప్రచారం
- విపక్ష పార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఏప్రిల్12

ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిరదని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. భూములపై కోర్టు÷-లో కొట్లాడి వాటిని దక్కించుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినప్పటికీ

మిగతా2లో

# పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా



మండపేట, ఏప్రిల్ 12

వైఎస్సార్సీపీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు

మిగతా2లో

# సాక్షి విలేకరులపై నమోదు చేసిన అక్రమ కేసును ఉపసంహారించు కోవాలి...

## అక్రమ కేసుకు నిరసనగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత

అమలాపురం,12



ఆంధ్రప్రదేశ్ సాక్షి మీడియా ఎడిటర్ ఆర్. ధనుంజయ్ రెడ్డి తో పాటు మరికొం దరిపై ప్రభుత్వం అక్రమంగా నమోదు చేసిన కేసులను సత్వరమే ఉప సంహరించుకోవాలని అమలాపురం ప్రెస్ క్లబ్ నేతలు శనివారం డి మాండ్ చేసారు. అక్రమ కేసును ఎత్తి వేయాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు వినతిపత్రం అందజేసారు. మీడియా ప్రతినిధులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సమంజసంకాదని, నిజాలను నిర్భయాలను ప్రచురిస్తూ, వాస్తవాలను వెలుగులోకి తీసుకు వస్తున్న సాక్షి పై ప్రభుత్వానికి అక్కసు తగదని మీడియా ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు వినతి పత్రాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ పరిపాల అధికారికి అందజేసారు. దీనిపై ఏవో సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు వివిధ జర్నలిస్ట్ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ఏపీ బీజేపీ అధ్యక్షుడుగా వైస్సార్సీపీ మాజీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి?



## సాయిరెడ్డికి బీజేపీ బిగ్ ఆఫర్

అమరావతి, ఏప్రిల్ 12

ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమిలో కొనసాగుతూనే బీజేపీ వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. సొంతంగా బలం పెంచుకోవటం పైన ఫోకస్ చేసింది.ఏపీ కేంద్రంగా జాతీయ స్థాయి వరకు పదవుల ఖరారులో కొత్త ప్రణాళికలు అమలు

మిగతా2లో

# అంబేడ్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే



- 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి

వివరాలు 2లో..

# నేను జర్నలిస్టుగా పనిచేశా..!

-మొదటి పేజీ తరువాయి

**అమరావతి, ఏప్రిల్ 12** : నేను ఒకప్పుడు జర్నలిస్టునే.. మీడియా రంగం గురించి నాకు అనుభవం ఉంది.. మీడియా రంగంలో ఉన్న ఇబ్బందులు ఇతర అంశాల పట్ల అవగాహన ఉందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ కేంద్రంలో గల తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2024- 25 సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సుమారు వందమంది జర్నలిస్టులకు 34 విభాగాల్లో ఉత్తమ జర్నలిస్టు ఉగాది అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు వార్త దినపత్రిక పాత్రికేయులు ఎండి ఖాజాపాషా (కేపీ)కు బహుముఖ ప్రజ్ఞాశాలి విభాగంలో 2024- 2025వ సంవత్సరానికి గాను ఉగాది ఉత్తమ జర్నలిస్టు పురస్కారాన్ని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్వి రమణ చేతులో మీదుగా అందుకున్నారు. శాలువాతో సత్కరించి మెమొంటోతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ మాట్లాడుతూ.. 1980 దశకంలో తను విజయవాడలో తన డిగ్రీ చదువు పూర్తి చేసుకున్నాక పాత్రికేయునిగా పనిచేశానని గుర్తు చేశారు. ఆరోజుల్లో ఓ పదిమంది పాత్రికేయులు మాత్రమే ఉండేవారని, జర్నలిస్టులు కొంత ఆత్మ విమర్శ చేసుకోవాలని, తను నిర్మొహమాటంగా కొన్ని విషయాలను చెబుతానని ఎన్వి రమణ పేర్కొన్నారు. ఇప్పటి పరిస్థితుల్లో లెక్కపెట్టలేనంతమంది జర్నలిస్టులు అయ్యారని అన్నారు. అప్పుడు ఎలక్ట్రానిక్ మీడియా లేదని ఇప్పుడు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ అదే విధంగా సోషల్ మీడియా ఉన్నాయని పేర్కొన్నారు. జర్నలిస్టులు తక్కువగా ఉన్న సమయంలోనే మీడియా రంగానికి ఎక్కువగా గౌరవం ఉండేదని పేర్కొన్నారు.

నేడు ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియా రావడంతో వాస్తవాలు తెలుసుకోకుండానే వార్తలు బ్రేకింగ్ న్యూస్ ప్రసారం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు తెలుగు భాష పై పట్టు ప్రధానమని అన్నారు. ప్రస్తుత తరుణంలో జర్నలిజం అనేక విమర్శలు ఎదుర్కొంటుందని వాటిని అధిగమించాలని గుర్తు చేశారు. జర్నలిజం విలువలు తగ్గడానికి కారణం అందరిని అన్నారు. జర్నలిస్టుల మధ్య ఐక్యత లేకపోవడం సంఘాలు పెరగడం వీటికి దారితీస్తుందని తన అభిప్రాయాన్ని ఖరాఖండిగా చెప్పారు. అందరూ ఏకతటిపైకి వచ్చి ఒక సంఘాన్ని పెట్టుకొని అందరికీ బాధ్యతగా గుర్తింపు కార్డులు జారీ చేసి సమస్యలపై ముక్తకంఠంతో పోరాడితే సాధించలేనిది అంటూ ఏమీ లేదని ఎన్వి రమణ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. వార్తలు ఎవరిపైన అయిన రాసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తమ వార్తల వల్ల ఇతరులకు నష్టం జరుగుతుంది అంటే వారి వివరణ తీసుకోవచ్చని చెప్పారు. ఎవరినైనా ఇంటర్వ్యూ చేసినా, ఇతర విషయాలు రాసినా పూర్తి విషయ పరిజ్ఞానం జర్నలిస్టుకు ఉండాలని సూచించారు. ఉగాది పురస్కారాలను ఉత్తమ జర్నలిస్టులకు అందజేసినందుకు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మేడవరపు రంగనాయకులను తదితర కమిటీని అభినందించారు.

**ఉత్తమ పురస్కారం అందుకోవడం గర్వంగా ఉంది - షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కేపీ**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ జర్నలిస్టులుగా ఎంపికైన వేళ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ చేతులమీదుగా బహుముఖ ప్రజ్ఞాశాలి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును తీసుకోవడం గర్వకారణంగా ఉందని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ) అన్నారు. న్యాయమూర్తి ఎన్వి రమణ చెప్పిన అనేక విషయాలు ఎంతో గొప్పగా ఉన్నాయని, ఆయన సూచనలు మీడియా రంగానికి అవి ఎంతో మేలు చేసే అంశాలని అన్నారు. ప్రస్తుత తరుణంలో మీడియా రంగం విలువలను ఎంతో చక్కగా ఉదహరించారని పేర్కొన్నారు. ఒక జర్నలిస్టుగా జీవితాన్ని ప్రారంభించి ఆ తర్వాత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించిన ఎన్వి రమణ మీడియాకు ఒక రోల్ మోడల్ అని అన్నారు. ఈ పురస్కారం అందుకోవడం గర్వంగా ఉందని కె.పి పేర్కొన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

**అవార్డు రాకతో ఆత్మీయ మిత్రుల సన్మానం**

ఉత్తమ జర్నలిస్టు ఉగాది పురస్కారం అందుకున్న జర్నలిస్ట్ కేపీని షాద్ నగర్ మిత్ర బృందం విజయవాడలో ఘనంగా సత్కరించింది. మధురాపురం మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ సాయి రెడ్డి, మాజీ జర్నలిస్ట్ అక్రమ్, కొత్తపేట ఉస్మాన్, పాటిగడ్డ రాజశేఖర్ రెడ్డి, మధు తదితరులు పూల బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు తీసుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎపిలో ఇంటర్ ఫలితాలు విడుదల

-మొదటి పేజీ తరువాయి

93 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు ప్రథమ స్థానం లభించింది. తొలి ఏడాది ఫలితాల్లో 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లాకు చివరి స్థానం వచ్చింది. రెండో ఏడాది ఫలితాల్లో 73 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి జిల్లా ఆఖరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి రిలీజ్ అయ్యాయి. ఈ పరీక్షల్లో పదేళ్లలో కంటే అత్యధిక శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. శనివారం ఉదయం సోషల్ విరీడియా ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ఏపీ ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. ఈసారి అత్యధికంగా పాస్ పర్సంటేజ్ నమోదు అవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 70 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. రెండో సంవత్సరంలో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. ప్రతీఏడు లాగే ఈ ఏడాది కూడా ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయిగా నిలిచింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో బాలికలు 71 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 64 శాతం ఉత్తీర్ణత పొందారు. అలాగే ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 81 శాతంతో బాలికలు ఉత్తీర్ణత పొందగా.. బాలురు 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదిలా ఉండగా.. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ బోర్డు కీలక సమాచారం ఇచ్చింది. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై ఇంటర్ బోర్డు అధికారులు ముఖ్య ప్రకటన చేశారు. మే 12 నుంచి ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ జరుగనుంది. మే 12 నుంచి 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు సప్లెమెంటరీ పరీక్షల కోసం ఫీజు చెల్లించాల్సిందిగా బోర్డు తెలిపింది. ఏప్రిల్ 22 వరకు చివరి తేదీగా ప్రకటించింది. అలాగే సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగనున్నాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడకుండా.. సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని అధికారులు కోరుతున్నారు.

## ప్రైవేట్ పరం కాకుండా 400 ఎకరాలు కాపాడాం

-మొదటి పేజీ తరువాయి

కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేశారు. హెచ్‌సీయూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా? విద్యార్థులను ప్రభావితం చేసి ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ పక్రియ ఉంటుంది. ఐసీఐసీఐ నుంచి మేం ఎలాంటి లోన్లు తీసుకోలేదు. కంచ గచ్చిబౌలి భూములపై ఎలాంటి వివాదాలు లేవు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాల కోసమే నిధులు సేకరిస్తున్నాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఇదిలావుంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన ఆరోపణలను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఖండిరచారు. కేటీ-ఆర్ నోటికొచ్చినట్లు-గా మాట్లాడి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. టీ-జీఐఐసీకి ఐసీఐసీఐ బ్యాంకు రుణం ఇచ్చినట్లు- కేటీఆర్ చెప్పడంలో వాస్తవం లేదన్నారు. టీ-జీఐఐసీ ఫేస్ వాల్యూ చూసి 27 కంపెనీలు బాండ్లు కొనుగోలు చేశాయని, తద్వారా వచ్చిన డబ్బులే ఐసీఐసీఐ బ్యాంక్ ద్వారా టీ-జీఐఐసీలో పడ్డాయని వివరించారు. ఐసీఐసీఐ బ్యాంకు రుణంపై కేటీ-ఆర్ చేసిన వ్యాఖ్యలతో.. కంచ గచ్చిబౌలి భూములు.. హెచ్‌సీయూ, అటవీ శాఖవి కాదని తేలిపోయిందని కిరణ్‌కుమార్ అన్నారు. పేద ప్రజలు సన్న బియ్యం అన్నం తింటుంటే.. భారాస నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు.

## పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా ఎమ్మెల్సీ తోట

-మొదటి పేజీ తరువాయి

జారీ చేశారు. ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కమిటీలో చోటు కల్పించినందుకు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు ప్రతి క్షణం కృషి చేస్తానని అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు. పార్టీ లక్ష్యాలు, విధానాలను ప్రజల మధ్యకి తీసుకెళ్లి, వైఎస్సార్సీపీ పూర్వవైభవానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తోట త్రిమూర్తులుకు పొలిటికల్ కమిటీలో స్థానం లభించడంపై మండపేట నియోజకవర్గం పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశాయి. రూరల్ కన్వీనర్ పిల్లా వీరబాబు హర్షం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. అలాగే మాజీ మంత్రులు పిల్లి సుభాష్ చంద్రబోస్, పినిపే విశ్వరూప్, ముద్రగడ పద్మనాభంలను అడ్వైజరీ కమిటీలో సభ్యులుగా నియమించినందుకు ఆనందంగా ఉందన్నారు.

## కంపెనీలకు వరం...






**రైతులకు శాపంసోలార్ విద్యుత్ ఉత్పత్తి పేరుతో రైతులకు తీరని నష్టం**

**ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల రైతులకు వరమా...శాపమా.. అంశంపై ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో సదస్సు**

అనంతపురము ఏప్రిల్ 12:ని: సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కంపెనీలకు వరంగా మారనుండగా రైతులకు శాపంగా మారనున్నాయని ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు రైతుకు శాపమా...వరమా అన్న అంశంపై ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం నాడు సదస్సు జరిగింది. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుల్లో ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. విద్యుత్ ఉత్పిత్తి కేంద్రాల ఏర్పాటు పేరుతో రాష్ట్రంలోని అనంతపురం, కర్నూలు, కడప, ప్రకాశం జిల్లాల పరిధిలో పెద్దఎత్తున భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు సిద్ధమైందని తెలిపారు. 38 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కోసమని 1.90 లక్షల ఎకరాల భూమిని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఇందులో ఆదానికి 75 వేల ఎకరాలు కాగా, అంబానికి 46555 ఇవ్వాలన్న ప్రతిపాదనలున్నట్టు వివరించారు. ఈ భూములన్నింటినీ లీజుల పేరుతో ఇవ్వనున్నట్టు చెప్పారు. ఏడాదికి ఎకరానికి రూ.30 వేల చొప్పున లీజు ఇవ్వనున్నట్టు ప్రభుత్వం చెబుతోందన్నారు. అయితే ఆ భూములకు ఎటువంటి రక్షణ అన్నది మాత్రం ప్రశ్నార్థకంగానే ఉందని చెప్పారు. లీజుకు తీసుకున్న భూములను కంపెనీలు బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణం పొందుతున్నాయన్నారు. ఒకవేళ కంపెనీలు రుణం చెల్లించకుంటే రైతు భూముల పరిస్థితి ఏమిటన్నది తెలియడం లేదని చెప్పారు. ఇప్పుడు లీజు కుదుర్చుకుంటున్నది 30 సంవత్సరాలకు అని తెలిపారు. 30 సంవత్సరాల తరువాత భూములు వెనక్కి ఇస్తే ఎవరి హద్దులు ఏమిటో కూడా తెలియని స్థితి ఉంటుందని పేర్కొన్నారు. ఇంత పెద్దఎత్తున సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు ద్వారా వచ్చే పర్యావరణ సమస్యలను ప్రభుత్వం పట్టించుకుంటున్న దాఖలాల్లేవని తెలిపారు. రాజస్థాన్‌లో ఈ రకంగా ఏర్పాట్కైన విద్యుత్ ఉత్పత్తి కేంద్రంపై పరిశీలన జరుపగా ఉష్ణోగ్రతల్లో తేడాలున్నాయని తెలిసిందని వివరించారు. ఇక్కడా అటువంటి వాతావరణ మార్పులొస్తే ప్రజలకు ఇక్కట్లు తప్పవని తెలిపారు. ఇవి చాలావన్నట్టు పంప్డ స్టోరేజీ పద్దతుల్లో నీటి వసతివున్న చోట ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. అతి తక్కువగా నీటి వసి ఉన్న అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే వీటి ఏర్పాటుకు ప్రయత్నాలు సాగుతుండటం గమనార్హమన్నారు. ఉన్న కొద్దిపాటి నీళ్లను వీటికి వినియోగిస్తే వ్యవసాయం పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా ఉంది. ఇప్పటికే ఏర్పాట్కైన ఎన్‌పికుంటలో చూస్తే స్థానికంగా ఉపాధి లబించిన దాఖలాలుల కూడా లేవన్నది స్పష్టమైందన్నారు. ఏ రకంగా చూసినా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కార్పొరేట్లకు కాసులు కురిపించేవిగా ఉండగా రైతులకు నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్ఎం.బాషా, ఎపి రైతు సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు హరి, ఎపి కౌతు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలరంగయ్య, ఉపాధ్యక్షులు విరూపాక్షి, రాజారాంరెడ్డి, బిహెచ్.రాయుడు, నాయకులు చెన్నారెడ్డి, వలి, సుధాకర్, పోతులయ్య, కదిరప్ప, ఎంకె.వెంకటరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వెంకి, రాహుల్, , సువర్ణమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఏపీ బీజేపీ అధ్యక్షుడుగా వైస్సార్సీపీ మాజీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి?

-మొదటి పేజీ తరువాయి

చేస్తోంది. ఏపీలో ప్రస్తుతం నెలకున్న పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకోవాలని భావిస్తోంది

.అందులో భాగంగా ఢిల్లీ కేంద్రంగా కీలక మంత్రాంగం సాగుతోంది. రాజకీయాల నుంచి నిష్క్రమిస్తున్నట్లుగా ప్రకటించిన సాయిరెడ్డికి బీజేపీ నుంచి బిగ్ ఆఫర్ వచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారం ఇప్పుడు కూటమిలో ఆసక్తికర చర్చగా మారింది.

**బీజేపీ కొత్త వ్యూహం**ఏపీలో బీజేపీ వ్యూహాత్మక ఎత్తుగడలు వేస్తోంది. జాతీయ అధ్యక్షుడు.. ఏపీ బీజేపీ అధ్యక్ష నియామక ప్రక్రియలో భాగంగా కొత్త నిర్ణయాల దిశగా కసరత్తు చేస్తోంది. కూటమిలో కొనసాగుతూనే సొంతంగా తమ బలం పెంచుకోవటమే లక్ష్యంగా కార్యాచరణకు తుది రూపు ఇస్తోంది.

వైసీపీలో ముఖ్య నేతగా వ్యవహరించిన మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. తాను ఏ పార్టీలో నూ చేరటం లేదని... వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు. జగన్ కోటరీ అంటూ వైసీపీ ముఖ్య నేతలను టార్గెట్ చేసారు. జగన్ హయాంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణల వేళ.. మద్యం, కాకినాడ పోర్టులో పార్టీలోని ముఖ్యుల పేర్లను ప్రస్తావిస్తూ కీలక వ్యాఖ్యలు చేసారు. కాగా, రాజ్యసభ సభ్యత్వానికి సాయిరెడ్డి రాజీనామా చేసారు.

**సాయిరెడ్డి నిర్ణయం మార్పు..!**వైసీపీకి రాజీనామా చేసే సమయంలోనే సాయిరెడ్డి బీజేపీ నేతలతో టచ్ లోకి వెళ్లారనే ప్రచారం సాగింది. కాగా, సాయిరెడ్డి తాన ఏ పార్టీలో చేరటం లేదని తేల్చి చెప్పారు. ఇప్పుడు ఢిల్లీ కేంద్రంగా సాయిరెడ్డి బీజేపీ లోకి ఎంట్రీ ఇవ్వటానికి రంగం సిద్దమైనట్లు పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. బీజేపీ నేతల్లోనే ఈ చర్చ మొదలైంది.

ఏపీలో సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం తిరిగి బీజేపీ నుంచి సాయిరెడ్డికే కేటాయించనున్నట్లు చెబుతున్నారు. సాయిరెడ్డి రాజీనామా చేసిన స్థానం బీజేపీకి దక్కేలా ఇప్పటికే కూటమిలో నిర్ణయం జరిగింది. వైసీపీ ఎంపీ ఆర్ క్రిష్ణయ్య రాజీనామా చేసి తిరిగి బీజేపీ నుంచి ఎన్నికైన విధంగానే సాయిరెడ్డి విషయంలో జరగనుందని ఢిల్లీలోని బీజేపీ నేతల సమాచారం. అయితే, సాయిరెడ్డి కూటమి పార్టీల్లో చేరిక పైన టీడీపీ నుంచి అభ్యంతరం వ్యక్తం అవుతున్నట్లు చెబుతున్నారు.

**తిరిగి రాజ్యసభకు**సాయిరెడ్డి వైసీపీ వీడిన సమయంలోనే బీజేపీలో చేరుతారనే ప్రచారం సాగింది. అయితే, కూటమి లో కీలక భాగస్వామిగా ఉన్న చంద్రబాబు ఆయన రాక పైన అభ్యంతరం వ్యక్తం చేసినట్లు పార్టీ నేతల సమాచారం. వైసీపీలో నెంబర్ టూగా..తమ ను ఇబ్బంది పెట్టిన సాయిరెడ్డికి అవకాశం ఇవ్వ ద్దని సూచించినట్లు అప్పట్లోనే బీజేపీ నేతలు అంతర్గత చర్చల్లో చెప్పుకొచ్చారు. దీంతో, కొంత కాలం ఆగి నిర్ణయం తీసుకునే విధంగా సాయిరెడ్డి ముందుగా రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.

కాగా, ఇప్పుడు రాజ్యసభ సీటు భర్తీకి నోటిఫికేషన్ విడుదలకు రంగం సిద్దమైంది. ఈ సమయంలో బీజేపీ తిరిగి సాయిరెడ్డికే అవకాశం ఇవ్వనుందని భావిస్తున్నారు. అయితే.. సాయిరెడ్డి బీజేపీలో చేరటం ద్వారా ఏపీలో భవిష్యత్ రాజకీయాల పైన ఆ పార్టీ నేతలు స్పష్టమైన వ్యూహంతో ఉన్నట్లు కనిపిస్తోంది. మరి.. సాయిరెడ్డి బీజేపీ నుంచి రాజ్యసభకు వెళ్తారా.. లేక, రాజకీయాలకు దూరంగానే ఉంటారా అనేది ఇప్పుడు స్పష్టత రావాల్సి ఉంది.

## జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

-మొదటి పేజీ తరువాయి

అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు. సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేవిరీ లేదని పేర్కొన్నారు. జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయమనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని వెంకయ్యనాయుడు సూచించారు. అలాగే రాజకీయనేతలు సంయమనంతో మాట్లాడాలని, నిందలు, అసభ్య పదజాలం ఉపయోగించే సంస్కృతి మంచిది కాదన్నారు. గత ఎన్నికలలో బూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో వీరికే తెలుసు అంటూ సెట్కెర్లు వేశారు. అసెంబ్లీలో అభివృద్ధి, సిద్ధాంతాలు, సమస్యలపై చర్చల కంటే నేతల బూతులు ఎక్కువయ్యాయి.. అసెంబ్లీలో బట్టలు చించుకుని కొట్టుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇంట్లో ఉండే అమ్మను, భార్యను తమ నేతలతో బూతులు తిట్టించి కొందరు రాక్షసానందం పొందారన్న ఆయన.. నువ్వే నా.. మేం అంతే అంటూ మరికొద్దిమంది బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. గత ఎన్నికలలో భూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో వీరికే తెలుసు.. ప్రజలు అందరూ ఆ నేతల బూతులు వినలేక.. పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఓటు వేసి ఓడిరచారు.. బూతులు కంటే పోలింగ్ భూత్ గొప్పది.. బలమైనది అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.. భాషను జాగ్రత్తగా వాడాలి అని వెంకయ్య నాయుడు సూచించారు.. ఇక, ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం... చదువు, వైద్యం మాత్రమే ఉచితంగా ఇవ్వాలి.. కానీ, ఉచితపథకాల వల్ల నష్టం తప్ప లాభం ఉండదు అన్నారు.. మరోవైపు, ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల సమయం ఆదా, ఖర్చు ఆదా అవుతుందన్నారు.. ఎన్నికల ఖర్చు వేలకోట్లుకు చేరింది.. నేను ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో ప్రజలు విరాళంగా కొంత డబ్బులు ఇచ్చారు.. నేను రూపాయల జేబులో నుండి తీయలేదు.. ఒక్క రూపాయి జేబులో వేసుకోలేదని గుర్తుచేసుకున్నారు.. రాజకీయాల్లో కులం, ధనం, మతం లేకుండా చేయాలి.. కానీ, కులం, డబ్బులు, క్రిమినల్స్‌కి ఇప్పుడున్న పార్టీలు ప్రధాన్యత ఇస్తున్నాయన్నారు. ఇది విపరీత పరిణామాలకు దారితీస్తోందని గుర్తించాలని అన్నారు.

## అంబేడ్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే

-మొదటి పేజీ తరువాయి

**విజయవాడ,ఏప్రిల్12:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను గౌరవించింది భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం అని, 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే అని పురందేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై రాష్ట్రస్థాయి కార్యాచరణ సమావేశానికి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరితో పాటు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హాజరయ్యారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ... 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమసమాజ స్థాపనకు కృషి చేశారు. 2014 ఎన్నికల్లో విపక్షాలు మా పట్ల దుష్ప్రచారం చేశాయి. అంబేద్కర్‌ను గౌరవించింది బీజేపీ మాత్రమే. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయి. నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే. డీకే శివకుమార్ ముస్లిం మైనారిటీ-లకు 4??? అదనపు రిజర్వేషన్ ఇవ్వడానికి రాజ్యాంగాన్ని మార్చేస్తాం అన్నారు. శివకుమార్‌కు రాజ్యాంగం పట్ల ఉన్న గౌరవం ఇదేనా.. వీరికోసం మార్చేస్తారా?' అని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతి వేడుకలు రేపటి నుంచి 25వ తేదీ వరకూ జరపాలని నిర్ణయం తీసుకున్నాం. అంబేద్కర్ ఆశయాలను గ్రామగ్రామాలకూ తీసుకెళ్ళాలని నిర్ణయించారు. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారనే కాంగ్రెస్ దుష్ప్రచారం వల్ల వచ్చిన అనుమానాలు లేకుండా చేయడానికే ఈ వేడుకలు. అంబేద్కర్‌ను ఓడిరచాలని నెహ్రూ అప్పట్లో ఆదేశించారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ రాజ్యాంగానికి తూట్లు- పొడిచింది. మోడీ దేశ అభువృద్ధి కోసం రాజ్యాంగ సవరణలు చేశారు. పార్టీ అధికారం కోసం ఏనాడూ బీజేపీ రాజ్యాంగ సవరణలు చేయలేదు. మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధి ధ్యేయంగా అంబేద్కర్

# ఎమ్మెల్యే పోచారం కు వినతి పత్రం అందజేసిన తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జేఏసీ సభ్యులు

బాన్సువాడ ఏప్రిల్ 12 తెలంగాణ ఎంప్లా యిస్ జేఏసీ ఉద్యమ కార్యాచరణలో భాగంగా,ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 57 సమస్యల పరిష్కారానికి, ప్రజా ప్రతినిధులకు మెమొరాండం సమర్పించడం లో భాగంగా శనివారం బాన్సువాడ డివిజన్ కేంద్రంలో, బాన్సువాడ శాసనసభ్యులైనటువంటి పోచారం శ్రీనివాస్ రెడ్డి ని ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై మెమోరాండం ను జేఏసీ సభ్యులు అందజేశారుఉద్యోగుల సమస్యల పై పోచారం శ్రీనివాస్ రెడ్డి కి వివరించారు పెండింగ్ డీఏలు, పిఆర్సి హెల్త్ కార్డులు, సిపిఎస్ రద్దు, పెన్షనర్ల బకాయిలు, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యూలరైజ్ మొదలగు 57 సమస్యలను తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నరాల వెంకటరెడ్డి పోచారం కు క్షుణ్ణంగా వివరించారు ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గౌరవ ముఖ్యమంత్రి గారితో చర్చించి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే పోచారం ను కోరారు ముఖ్యంగా సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను ప్రవేశపెట్టాలని మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా హామీలను నిలబెట్టుకోవాలని అన్నారుఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, సమస్యలపై ప్రభుత్వానికి తెలియజేస్తానని నా మీద ఉన్న నమ్మకంతో మీ సమస్యలను నా దృష్టికి తీసుకు వచ్చినందుకు మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ జైంట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, సెక్రటరీ జనరల్ దేవేందర్, కుశాల్ తో పాటు ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ లో ఉన్నటువంటి 27 సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు పి ఆర్ టి యు శ్రీనివాస్ సాయి రెడ్డి ఎల్లారెడ్డి హనుమంత్ రెడ్డి రాజు చింతల లింగం తదితరులు పాల్గొన్నారు



## గోలిగూడ హనుమాన్ మందిరంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



బాన్స్వాడ ఏప్రిల్ 12బాన్సువాడ మండలం తో పాటు పట్టణంలోని పలు హనుమాన్ మందిరాలలో హనుమాన్ జయంతి సందర్భంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉదయం నుండే ఆలయాలకు భక్తులు పోటెత్తారు శనివారం ఉదయం ఆలయాలన్నీ హనుమాన్ చాలీసాలు మరియు హారతి పాటలతో మారుమోగాయి గౌలిగూడ లోని హనుమాన్ మందిరంలో రమేష్ గౌడ్ అనేదాత నాగ పడిగె తోపాటు అభిషేక కలిశ పాత్రను వితరణ చేశాడు హనుమాన్ జయంతి పురస్కరించుకొని భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పూజారి విశ్వంబర్ తో పాటుఅన్న ప్రసాద దాత కాసుల రోహిత్ కమిటీ మెంబెర్స్ యదుబల్లె గంగాధర్ ఇంగోలి వెంకట్ రావు బసంత్ బోన్సలే మరొతి రావు యదుబల్లె అశోక్ లాడే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ జయంతి సందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే పోచారం



బాన్సువాడ ఏప్రిల్ 12 ( హనుమాన్ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని పెద్ద హనుమాన్ మందిరం,పాత బాన్సువాడ మరియు దేశాయిపేట గ్రామంలోని హనుమాన్ మందిరాలలో శనివారం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం వర్ని మండల పరిధిలోని బెల్యా నాయక్ తండాలో శ్రీ శివ పంచాయతన అభయాంజనేయ స్వామి వారి విగ్రహప్రతిష్టాపనకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలునిర్వహించారు ఆయనతోపాటుఈకార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు భక్తులు

## ఇంటర్ ఫలితాలలో వికాస్ కళాశాల విద్యార్థుల విజయ కేతనం




కుప్పం నియోజకవర్గం, ఏప్రిల్12,: కుప్పం పట్టణం వికాస్ కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని కళాశాల వ్యవస్థాపక అధ్యక్షుడు మంజునాథ్ బాబు తెలిపారు. 2024-25 సం. ఇంటర్మీడియట్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు పట్టణంలో ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారని తెలిపారు. కళాశాల ప్రారంభించినప్పటి నుండి రాష్ట్ర స్థాయిలో కార్పొరేట్ కళాశాలకు దీటుగా అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్న వికాస్ కళాశాల విద్యార్థులు ఈ సంవత్సరం ఫలితాల్లో సైతం అత్యుత్తమ ఫలితాలను సాధించారన్నారు. సీనియర్ బైపిసి విభాగంలో కుప్పం నియోజకవర్గంలో ప్రథమ స్థానాన్ని ఎం.అర్షియా 983/1000, కే.సుమిత్ర 971/1000 మార్కులు సాధించారన్నారు. అదేవిధంగా ఎంపీసీలో మేఘనప్రియ 981/1000, ఎం.చిత్ర 961/1000, ఎం.ఎన్.హర్షిత 931/1000, సీఈసీ విభాగంలో సి.నాగవేణి 934/1000, ఆర్.అరుణ్ 914/1000, జూనియర్ బైపీసీ విభాగంలో కుప్పం నియోజకవర్గంలో ప్రథమ స్థానాన్ని వి.నదియా 420/440 మార్కులు, సీఈసీ విభాగంలో జె.ఎం.జ్యోతిక 468/500, ఎంపీసీలో ఎస్.గాయత్రి 435/470, ఎస్.ముకుంద 431/470, బి.శిరీష 429/470, ఆర్.పూజిత 418/470, కే.వేణుగోపాల్ 414/470, మార్కులు సాధించారన్నారు. వెనకబడిన విద్యార్థులను సైతం ప్రతిభావంతులుగా

# ఇంటర్ ఉత్తీర్ణతలో 100% శాతం ఫలితాలు సాధించిన ఎంజెపి,కేజీబీవీ కళాశాలలు






దొరవారిసత్రం (గోపాల్):-ఇంటర్ విద్యార్థులు ఎదురుచూసిన పరీక్ష ఫలితాలు శనివారం విడుదలయ్యాయి.మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకులం,(బాలురు) కస్తూర్బా గాంధీ విద్యాలయం (బాలికలు) కళాశాలల విద్యార్థినీ,విద్యార్థులు ఇంటర్ విద్యలో మంచి ప్రతిభ ఉత్తమ ఫలితాలు సాధించారు.100% శాతం ఇంటర్ విద్యార్థులు ఉత్తీర్ణత చెందారు.ఎం జె పి,బి సి గురుకులంలోని విద్యాభ్యాసం కొనసాగించిన ప్రథమ సంవత్సరం విద్యార్థుల్లో 121/122లో99%ఽ%విద్యార్థులు ఉత్తీర్ణత చెందారు.ద్వితీయ ఇంటర్ లో మొత్తం 119/119 నూరు శాతం ఉత్తీర్ణులయ్యారు.ఎంపీసీ సీనియర్ ఇంటర్ బి నాగ వినయ్982/1000-జీ లోకేష్ ( బైపిసి )978/1000-సి ఉమా మహేష్ ( సిఇసి )933/1000 మంచి మార్కులను సాధించారు.అదేవిధంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఒకేషనల్ సీనియర్ ఇంటర్ గ్రూపులోని విద్యార్థినిలు 19 మందికి గాను 17 మంది పాసయ్యారు 90% ఫలితాలు పొందారు ప్రథమ సంవత్సరంలో ఏ గాయత్రి 480 మార్కులు, పి చందు 474 మార్కులతో ప్రథమ సంవత్సరం ఫలితాలు సాధించారు.సెకండ్ ఇయర్ లో కే కీర్తన 949/1000 సెకండ్ ర్యాంకులో నిలిచింది. మావిళ్ళపాడు ఏపీ మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థుల్లో ఫలితాలు చూస్తే ఎస్ దేవసేని సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 843/1000- ఉత్తమ ర్యాంకు సాధించింది.టి బొమ్మయ్య ( ఎంపీసీ )438/470,కే భవాని శ్రీ ( జూ.సీఇ సి 428/500 ఫలితాలను సాధించి ఆ కళాశాలలకు గుర్తింపు తెచ్చారు.విద్యార్థినీ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించిన తరుణంలో పిల్లలతల్లిదండ్రులు కళాశాలల ప్రిన్సిపాల్ లకు అభినందనలు తెలియజేశారు.కార్పొరేట్ కళాశాలలకు దీటుగా మంచి ఉత్తమ ఫలితాలు సాధించడంతో ఆ కళాశాలలకు ప్రత్యేక గుర్తింపు కూడా రానుంది.

## పలువురిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



బాన్సువాడ ఏప్రిల్ 1 నసుర్లబాద్ మండలం నాచుపల్లి గ్రామంలో గురువారం రోజున జరిగినవంటి కోత మిషన్ ప్రమాదంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త గంపల శంకర్ మరియు కాంశేట్ పల్లి గ్రామానికి చెందిన భారస సీనియర్ కార్యకర్త వెంకట్ సార్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారి కుటుంబాలకు బి ఆర్ ఎస్ నాయకులు షేక్ జుబేర్ తో పాటు బి ఆర్ఎస్ నాయకులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు కుటుంబ సభ్యులకు మనో ధైర్యం ఇచ్చారు టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు
ఈ కార్యక్రమంలో మండల నాయకులు యం.డి అప్రోజ్ టేకుర్ల సాయిలు కురుమ గంగారం కిసారి అంజయ్య మరియు బాన్స్వాడ నాయకులు మోచి గణేష్ శివసూరి రమేష్ యాదవ్ సంజయ్ నాయకులు ఉన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు స్వాగతం పలికిన బిజెపి నేతలు



నాయుడుపేట తిరుపతిలోశనివారం జరుగునున్న వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమంలో పాల్గొన్నందుకు హైదరాబాదు నుండి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుకు పలువురు బిజెపి నేతలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బొల్లకాయల విజయభాస్కర్ మాజీ రాష్ట్ర కార్యవర్గ

## భక్త కనకదాసు విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



తిరుపతి ఏప్రిల్ 12 తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి పరమ భక్తుడైన శ్రీ భక్త కనకదాస విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గడిచిన కొన్ని సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులకు సంఘం నాయకులు వినతులు ఇవ్వడం జరిగింది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుపతి శాసన సభ్యునిగా ఎన్నికైన ఆరణి శ్రీనివాసులు గారికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు కురుబ సంఘం నాయకులు వినతులు ఇచ్చారు. ఈ క్రమంలో తిరుపతి నగర పరిధిలోని బస్టాండ్ కూడలి( పూర్ణకుంభం సర్కిల్) వద్ద శ్రీ భక్త కనకదాస విగ్రహ ఏర్పాటుకు శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేతుల మీదుగా విగ్రహ స్థాపన కోసం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రంలో శ్రీ భక్త కనకదాస విగ్రహ ఏర్పాటు కు పూజ చేయడం చాలా సంతోషదాయకమన్నారు. భక్త కనకదాస భక్తి భావాలను, అనేక రచనలను, గేయాలను రచించిన మహెూన్నత వ్యక్తి అని అన్నారు. తన గాత్రంతో పాటలు, పద్యాలతో ఊరూరు తిరిగి ప్రజల్లో ఉన్న మూఢ నమ్మకాలను పోగొట్టే విధంగా కళాత్మక గానాలనుఆలపించారన్నారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటుకు చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును విగ్రహ సాధన కమిటీ సభ్యులు కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు, తిరుమల తిరుపతి కురుబ సంఘం అధ్యక్షులు మంగిరి రెడ్డప్ప ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో తిరుమల తిరుపతి కురుబ సంఘం నాయకులు గుండ్లూరు శ్రీనివాసులు, రెడ్డి కుమార్ గౌడ్, రిటైర్డ్ డిఎస్పి పోతప్ప, డి వి రమణ,రఘురామ్, వెంకటప్ప, శ్యామంతుల రమణ,శంకరయ్య, హరినాథ్, మద్దిగిరి నాగ సుబ్బయ్య, చెర్లోపల్లి మల్లయ్య, రెడ్డిశేఖర్, డి. పోతయ్య, ఆవుల రవీంద్ర, పోతాని సుధాకర్, ఆవుల మల్లికార్జున,టి.రవీంద్ర, బి. శ్రీనివాసులు,కె రామాంజులు, బిల్లా మహేంద్ర, విగ్రహ సాధన సమితి సభ్యులు పాల్గున్నారు.

# కలెక్టర్ గారూ...." ఇదెక్కడ అన్యాయం" సారూ...

## ఎన్నికల్లో ఓట్లు కోసం వస్తారు... దాహం కేకలు పట్టించుకోరు



**తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం. :** 10నెలలుగా గొంతెండిపోతున్నా మండల అధికారులు, పంచాయతీ పాలకులు పట్టించుకోవడం లేదు.కనబడని ఉన్నతధికారులు. పెళ్లకూరు మండలంలోని చిల్లకూరు గ్రామంలో ఉన్నా అరుంధతి కాలనిలో సుమారు 20కుటుంబాలు నివాసం ఉంటున్నారు. గ్రామానికి అత్యంత సమీపంలో స్వర్ణముఖి నది ఉంది. గ్రామంలో 3ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ లు ఉన్నాయి. అయితే 10 నెలల కిందట ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ లకు తాగునీరు సరఫరా చేసే విద్యుత్ మీటర్లు మరమ్మతుకు గురి కావడంతో తాగునీరు సరఫరా నిలిచిపోయింది. దాంతో జీలపాటూరు గ్రామానికి వెళ్లి వాటర్ క్యాన్లు తెచ్చుకుంటూ గొంతు తడుపుకుంటున్నారు. గత కొంత కాలంగా తాగునీటి సమస్య గురించి కాలనీ ప్రజలు అటు ఎంపీడీఓ కి, అధికారులకు, పంచాయతీ పాలకులకు విన్నవించుకుంటున్నా పట్టించుకోవడం లేదు. తాగునీటి సమస్య పరిష్కరించే వాళ్ళు కనుమరుగపోయారు. సుమారు10 నెలలకు పైగా తాగునీరు సరఫరా కాకపోవడంతో కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. త్వరలో మండల కేంద్రమైన పెళ్లకూరు ప్రభుత్వ కార్యాలయాల ముందు కాళీ బిందెలతో నిరసనలు చేపట్టి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు ఇక్కడ ప్రజలు సన్నద్ధం అవుతున్నారు. కాలనీ ప్రజలకు అండగా గ్రామంలోని అన్నీ వర్గాల ప్రజలు తోడుగా నిలిచి తాగునీటి సమస్య పరిస్కారం చేసుకునేందుకు సహకరించాలని కోరుతున్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రగతి విద్యార్థుల ప్రభంజనం

## ఒత్తిడిలేని, ప్రణాళిక బద్ధమైన బోధనతో అత్యుత్తమ ఫలితాలు

### ప్రగతి విద్యా సంస్థల చైర్మన్ పసుపులేటి కిషోర్



**కోట:** రాష్ట్ర వ్యాప్తంగా శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో భాగంగా కోట పట్టణం లోని శ్రీ ప్రగతి జూనియర్ కాలేజ్ విద్యార్థులు జయకేతనం ఎగుర వేశారు.జూనియర్ ఇంటర్ లో 130 మందికి గాను 127 మంది ఉత్తీర్ణత సాధించగా, సీనియర్ ఇంటర్ లో 135 మందికి గాను 133 మంది ఉత్తీర్ణత సాధించారు. సీనియర్ బైపీసీ విద్యార్థిని వై. ఆశ్రిత 986 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా, సీనియర్ ఎంపీసీ విద్యార్థిని యం సుమ 984 మార్కులతో ప్రథమ స్థానం, జూనియర్ ఎంపీసీ లో బి.సాయి జస్విత 470 కి 464 మార్కులతో ప్రథమ స్థానం, యం. కావ్య శ్రీ మరియు పి. వాసవి 463 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు.అలాగే జూనియర్ సీఇ సి లో బి. పల్లవి 437 మార్కులతో ప్రథమ స్థానం, సీనియర్ సీఇ సి లో కే.చరణ్ 879 మార్కులతో ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి కిషోర్ విద్యార్థులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల, ఉపాధ్యాయుల కృషి,శ్రమకు తగ్గ ఫలితం గా ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. విద్యా సంవత్సరం ఆరంభం నుంచే ప్రణాళికా బద్దంగా బోధించి ఇంతటి ఘనమైన ఫలితాలు సాధించామన్నారు. కళాశాలలో సీనియర్ ఉపాధ్యాయులు విద్యా సంవత్సరం ఆరంభం నుంచి విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా బోధించడం జరుగుతుందన్నారు. కళాశాలలో ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధను పెట్టి బోధించడం జరుగుతుందన్నారు. ఒత్తిడి లేని విద్యతోతమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. విద్యార్థుల ప్రగతిలో భాగస్వాములైన తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపుతున్నామన్నారు.

# కాలం చెల్లిన బస్సులతో ఎన్నేళ్లీ ప్రయాణం..

## చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా మారని కుప్పం ఆర్టీసీ డిపో పరిస్థితి...

### మండి పడుతున్న ఆర్టీసీ ప్రయాణీకులు..



**కుప్పం నియోజకవర్గం, ఏప్రిల్12, :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కుప్పం ఆర్టీసీ డిపో పరిస్థితులు మారుతాయని గంపెడాశతో ఎదురుచూసిన ప్రయాణీకుల ఆశలు అడియాశలు అయ్యాయి. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కుప్పం ఆర్టీసీ డిపోకు వచ్చిన కొత్తబస్సులు నేటికి 16లక్షల కిలోమీటర్లు తిరిగి మూలన పడే స్థితిలో ఉన్నాయి. అయినప్పటికీ అవే బస్సులలో ప్రయాణీకులు గత్యంతరం లేక రాకపోకలు కొనసాగిస్తున్నారు. తమిళనాడు ఆర్టీసీ బస్సులకు ధీటుగా మన బస్సులు లేకపోయినప్పటికీ ప్రధాన రహదారిలో మాత్రం ఒక మోస్తారు బస్సులను ఆర్టీసీ అధికారులు నడుపుతున్నారు. మరోవైపు కాలం చెల్లిన బస్సులను నడుపుతూ డ్రైవర్లు సైతం అనారోగ్యానికి గురవుతున్నారు. ఇక బస్సులలో ప్రయాణించే వారి పరిస్థితి చెప్పనలవి కాదు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే కుప్పం ఆర్టీసీ డిపోకు పూర్వ వైభవం వస్తుందని ఎదురుచూసిన ప్రయాణీకులకు చుక్కెదురైంది. కొత్త బస్సులు రాకపోగా కాలం చెల్లిన బస్సులలో ఒకవైపు వర్షానికి ఊరుస్తూ, మరోవైపు ఇంజిన్ లో నుండి వస్తున్న పొగను పీలుస్తూ, ఇంకోవైపు భయంకరమైన శబ్దాలతో తమ గమ్యస్థానాలకు ప్రయాణించాల్సిన దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని ప్రయాణీకులు నిప్పులు చెరుగుతున్నారు. డిపో పరిధిలో 56 కాలం చెల్లిన బస్సులు నేటికి ప్రయాణీకులకు సేవలు అందిస్తున్నాయి. స్థానికంగా అందరికీ అందుబాటులో ఉన్న ఓ సీనియర్ నాయకుడికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్టీసీ ఉపాధ్యక్షుడి పదవి ఇచ్చినప్పటికీ కుప్పం ఆర్టీసీ డిపోలో ఏమాత్రం మార్పు లేదని ప్రయాణీకులు వాపోతున్నారు. ఆయన కూడా ఆర్టీసీకి నష్టాలు తెచ్చేవిధంగానే వ్యవహరిస్తున్నాడని స్థానిక ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ కుప్పం ఆర్టీసీ డిపోకు పూర్వ వైభవం వచ్చేనా అని ఇటు ఆర్టీసీ ఉద్యోగులలో, అటు ప్రజలలో అనుమానం లేకపోలేదు. డిపో పరిస్థితిపై కుప్పం ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు గత రెండు రోజుల క్రితం, ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పీఎస్ మునిరత్నంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయమై ఆర్టీసీ డిపో మేనేజర్ గోపినాథ్ ను ఉదయం ప్రతినిధి వివరణ కోరగా, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే కుప్పం ఆర్టీసీ డిపోకు 50 కొత్త పల్లెవెలుగు బస్సులు రానున్నట్లు వారు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.

# పాతకక్షలతో రైతుపై హత్యాయత్నం



**మదనపల్లె, ఏప్రిల్ 12(** పాతకక్షలతో ఓ రైతుపై కొందరు వ్యక్తులు మూకుమ్మడిగా దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి పెద్దమండ్యం మండలంలో జరిగింది. మండలంలోని మిట్టమాలపల్లెకు చెందిన అమరేంద్ర(37)రైతు. ఈనేపథ్యంలో నాలుగేళ్ల కిందట గ్రామానికి చెందిన కదిరమ్మ వద్ద 20సెంట్ల భూమిని కొనుగోలు చేశాడు. దీంతోపాటు మరికొంత భూమిని కొనుగోలు చేసే ప్రయత్నంలో ఉండగా, గ్రామానికి చెందిన వెంకటాచలపతి, సాంబశివయ్య, పెంచలయ్య, రెడ్డిదినేష్, గంగాధర్, శ్రీరాములు, మహేంద్రలు కక్షకట్టారు. ముఖ్యంగా భూములకు అడ్డొస్తూ.. తరచూ గొడవలకు పాల్పడుతున్నారు. ఇదిలావుండగా శుక్రవారం రాత్రి వీరంతా కలసి అమరేంద్రపై కర్రలతో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన రైతును స్థానికులు 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు. అయితే వీరితో తనకు ప్రాణహాని ఉన్నట్లు అమరేంద్ర ఫిర్యాదులో పేర్కొన్నాడు.

# ఇంటర్ ఫలితాల్లో 94.7 శాతం ఉత్తీర్ణత సాధించిన గురుకుల విద్యార్థులు




## విద్యార్థులకు మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందనలు

**టంగుటూరు:** ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన రాష్ట్రంలోని గురుకుల విద్యార్థులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలా వీరాంజనేయస్వామి అభినందనలు తెలిపారు.శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో గురుకుల పాఠశాలల విద్యార్థులు 94.7 శాతం ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ ఈ ఉత్తీర్ణత సాధనలో భాగస్వాములైన గురుకుల సంస్థ ఉన్నతాధికారులకు,ఉపాధ్యాయులకు సిబ్బందికి అభినందనలు తెలిపారు.గతం కంటే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయని,ఇలాంటి విజయాలను కొనసాగిస్తూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.కూటమి ప్రభుత్వం వచ్చాక గురుకులాలు,వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు.పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీసీలో 986 మార్కులు సాధించిన నెల్లూరు జిల్లా కోడూరు గురుకుల పాఠశాల విద్యార్థిని వి.ప్రియాంక,బైపీసీలో 986 మార్కులు సాధించిన కృష్ణాజిల్లా ఈడుపుగల్లు గురుకుల విద్యార్థిని ఎన్.ఇందు,నెల్లూరు జిల్లా గూడూరు గురుకుల విద్యార్థిని డి.భావన ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

# కుప్పం ఎం ఎఫ్ సీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మట్టిలో మాణిక్యం...



ఎంపీసీ కోర్సులో చిత్తూరు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి భరత్

**కుప్పం నియోజకవర్గం, ఏప్రిల్12, :** రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో కుప్పం ఎం ఎఫ్ సీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ విద్యార్థి భరత్ 979/1000 మార్కులు సాధించి చిత్తూరు జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచాడు. అంతేకాకుండా, కళాశాలలో బైపీసీ విభాగంలో సైతం జి. తరుణశ్రీ 945 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచింది. రెండవ సంవత్సరంలో 9 మంది విద్యార్థులు 900 మార్కులకంటే ఎక్కువ మార్కులు సాధించారు. సి. యజుష 927, కే.జీవ 925, వి.మౌనిక 923, ఎం.ఇందు 918, ఆర్.సుందరేశ్వర్ 901, టి.భవాని 900 మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ వాసుదేవా రెడ్డి పేర్కొన్నారు. మొదటి సంవత్సరంలోనూ వి.ఉదయ్, ఎంపీసీ – 450/470 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచాడని, వెంకటలక్ష్మి బైపిసి – 404/440 మార్కుల సాధించారని తెలిపారు. కళాశాల ఉత్తీర్ణత శాతం రెండవ సంవత్సరంలో – 50%, మొదటి సంవత్సరంలో – 30% వచ్చాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన ఏ. భరత్ ను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు సన్మానించారు.

# ఇంటర్ ఫలితాల్లో వెంకటరెడ్డి సిద్ధార్థ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**మదనపల్లె, ఏప్రిల్ 12 :**టర్ బోర్డు శనివారం విడుదల చేసిన ఫలితాల్లో మదనపల్లెకు చెందిన శ్రీవెంకటరెడ్డి సిద్ధార్థ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ముఖ్యంగా ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి పట్టణ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఇందులోభాగంగా ఫస్టియర్ ఎంపీసీలో ఎస్.తభసుం-465, సమీనా-464, లక్ష్మీకుమార్ రెడ్డి-463, సాయిదీక్షిత-463, అజయ్ కుమార్-462, నిమ్రా-461, అప్సాన్ బేగ్-461, జితేశ్వర్ -461, పవన్ తేజ-461, తరుణ్ కుమార్-461, హితేష్-460, అరాఫత్-460, శ్రీజా-460, రుహినాజ్-460, రోహిత-460లు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. అలాగే సెకండియర్ ఎంపీసీలో దేదీప్యసాయి-987, బైపీసీలో రోషిణి-986, మల్లికార్జున-985, అల్మాష్-984, బాలనాగ హాసిని-985, మిథున్ హరిహరన్-984, అస్మా-983, నవ్యశ్రీ-982, జవహర్ ఫాతిమా-981, గంగోత్రి-980, తనుశ్రీ-980లు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈనేపథ్యంలో కళాశాల ప్రిన్సిపల్ ఇ.వెంకటరెడ్డి, ఏవో హేమంత్ కుమార్ రెడ్డి, అధ్యాపకులు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. దీంతోపాటు కళాశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మదనపల్లె కళాశాల విద్యార్థుల విజయకేతనం



**మదనపల్లె, ఏప్రిల్ 12 :** ఇంటర్ బోర్డు శనివారం విడుదల చేసిన ఫలితాల్లో మదనపల్లె జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ముఖ్యంగా ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఇందులోభాగంగా ఫస్టియర్ ఎంపీసీలో గంగోత్రి-462, దక్షిత-460, జయహర్షిత-459, భానుతేజ-456, బైపీసీలో అనీషా-419, పద్మప్రియ-414, షణ్ముఖప్రియా-414, సీఈసీలో రెడ్డిభాను-460, అనిత-423, సెకండియర్ ఎంపీసీలో అనిల్ కుమార్-981, మౌనిక-980, జ్ఞానప్రియ-980, రెడ్డిలోకేష్-980, బైపీసీలో అమృతనందిని-946, నందిని-924, ఎంఈసీలో యక్షిత-979, సీఈసీలో గురుచరణ్-967లు అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈనేపథ్యంలో కళాశాల కరెస్పాండెంట్ మహేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపల్ మల్లికార్జున, డైరెక్టర్ నాగిరెడ్డి, అధ్యాపకులు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. దీంతోపాటు కళాశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

### టాస్క్ సిఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : కల్వకుర్తి పట్టణం లోని హనుమాన్ జయంతి సందర్భంగా కైలాసగుట్ట హనుమాన్ దేవాలయం మరియు హనుమాన్ నగర్ లోని హనుమాన్ దేవాలయాలలో ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాలకు హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్%టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భక్తులందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించడం జరిగింది. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలుస్వీకరించి,స్వామి ఆశీస్సులతో పట్టణ ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఉండాలని,తనను పూజా కార్యక్రమాలకు ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లోమాజీ మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం ,శ్రీశైలం, పి ఎ సి ఎస్ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ చింతల వెంకట్ రెడ్డి,గౌరవ అధ్యక్షుడు డాక్టర్ దామోదర్ రెడ్డి,పురం శేఖర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,సైదులు యాదవ్,మల్లేష్ యాదవ్,చందుముదిరాజ్,బృంగి వివేకానంద,బొట్టు రాజు,భగత్ సింగ్, రామచందర్ సింగ్, వెంకటయ్య, గణేష్,మహేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిమ్ముల అల్వాల్ రెడ్డి మరణం విషాదకరం





### టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : వెల్దండ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిమ్ముల తిరుపతి రెడ్డి కుమారుడు చిమ్ముల అల్వాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెల్దండ పట్టణంలోని వారి నివాసంలో కుటుంబ సభ్యులకు సాను భూతిని తెలియజేస్తూ అల్వాల్ రెడ్డి మరణం దృష్టకరమని, కుటుంబ సభ్యుల కు అండగా ఉంటానని మనో ధైర్యంతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిమిర్యాల శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులు పంతుల నాయక్,చంద్ర శేఖర్,శ్రీను నాయక్,కొండల్ యాదవ్,రమేష్ నాయక్,దేవీలాల్,లక్ష్మణ్,జయరాం, లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి అనుగ్రహం పట్టణ ప్రజలపై ఉండాలి



### రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : కల్వకుర్తి పట్టణంలో హనుమాన్ నగర్ లోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించిన గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంజనేయ స్వామి అనుగ్రహంతో పట్టణ ప్రజలు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ ఉపస ర్పంచ్ నిరంజన్, నాయకులు ప్రభాకర్, దేవస్థానం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో.. సమీక్ష సమావేశం



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్ 12** :మందమర్రి ఏరియాలో ఏప్రిల్ 14 న నిర్వహించే,134 వ అంబేద్కర్ జయంతి వేడుకలు కు సంబంధించిన ఏర్పాట్లపై శనివారం అధికారులతో ఎస్.ఒ.టు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అంబేద్కర్ జయంతి సందర్భంగా మందమర్రి సింగరేణి అంబేద్కర్ గ్రీన్ పార్కు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించాలని, అదేవిధంగా అంబేద్కర్ జయంతి స్థానిక సీ.ఈ.ఆర్ క్లబ్ లో ఘనంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు,సంఘం సభ్యులకు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో.. ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్,ఎస్సీ లైసెన్ ఆఫీసర్ మైత్రేయ బంధు, ఎస్టి లైసెన్ ఆఫీసర్ బాబు, డివైపిఎం ఎం.డి ఆసిఫ్,ఆఫీస్ సూపరింటెండెంట్ రాయలింగు,సుదర్శన్ వైస్ ప్రెసిడెంట్ సింగరేణి ఎస్సీ మరియు ఎస్టి ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్,హరి రామకృష్ణ,కే.తిరుపతి (ఎస్సీ) డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, రవికుమార్ ఎస్టి జనరల్ సెక్రెటరీ,శివ (ఎస్టి) సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, తిరుపతి (ఎస్టి) వైస్ ప్రెసిడెంట్,ఎస్సీ %ఉ% ఎస్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గంజాయి మొక్కలను పెంచుతున్న వ్యక్తి అరెస్టు



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్ 12** : రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా (ఐపీఎస్) డిఐజి, మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ఆదేశాలతో.. మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గల దీపక్ నగర్ లోని ఒక ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతున్న యువకుడిని పట్టుకున్నట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.మందమర్రి పట్టణం దీపక్ నగర్ చెందిన ఒక యువకుడు (16 సంవత్సరాల 8 నెలలు) తన ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు సమాచారం రావడంతో,సిబ్బందితో కలిసి వెళ్లి తనిఖీచేయడం జరిగిందిన్నారు.ఇంటి వెనకాల తనిఖి చేయగా 12 గంజాయి మొక్కలు లభ్యమయ్యాయని వెంటనే అట్టి మొక్కలను పంచుల సమక్షంలో..స్వాధీనం చేసుకొని,అట్టి బాలుడిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు .మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా,ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు పెంచుతున్నట్లు, అదేవిధంగా తాగుతున్నట్లు తెలిస్తేతక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ.. వాళ్ళ కదలికలను చెడు అలవాట్లు గుర్తించాలని సందర్భంగా ఎస్ఐ కోరారు.అలాగే గంజాయి సేవించే వారిపై, గంజాయి పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇట్టి సమాచార సేకరణలో చురుకుగా వ్యవహరించిన, పోలీస్ సిబ్బందిని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ అభినందించి రివార్డు అందజేశారు.

## వైభవంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు





**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల వ్యాప్తంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది, ముందుగా అర్చకులు వేదమంత్రోచ్చరణలతోఅంజనేయుడికి అభిషేకం చేసి, చెందనం పెట్టి, తమలపాకుల మాలలు,పూలదండలతో అలంకరించి, ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి, మహాహారతి ఇచ్చి భక్తులకుతీర్థప్రసాదాలను వితరణ చేశారు,రాయికోడ్, సింగీతం లో పిల్లలు,పెద్దలు,యువకులు, మహిళలు భగవంతుని నామస్మరణ చేస్తూ, వివిధ భక్తి గీతాలకు నృత్యాలు చేస్తూ పురవిధులగుండా శోభాయాత్ర ను వైభవోపేతంగా నిర్వహించారు,అనంతరం నిర్వాహకులు హనుమాన్ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ గావించడం జరిగింది.

## బిజెపి ఆధ్వర్యంలో గావ్ చలో - బస్తి చలో



**అగ్నిధారన్యూస్ కమాన్ పూర్** : కమాన్ పూర్ మండలంలో బిజెపి మండల అధ్యక్షులు కోయడ సతీష్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గావ్ చలో బస్తీ చలో ప్రోగ్రాం లో భాగంగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి కమాన్ పూర్ మండల కేంద్రానికి రావడం జరిగింది. వారు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అయిన తర్వాత మొదటిసారి మండల కేంద్రం రావడంతో కమాన్ పూర్ మండల నాయకులు కార్యకర్తలు వారికి ఘనంగా స్వాగతం పలికి పూలదండ శాలువలతో సన్మానం చేయడం జరిగింది. తర్వాత అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న పిల్లలను వాళ్ళ తల్లిదండ్రులతో మాట్లాడి పోషకాహారం సరిగా అందిస్తున్నారా లేదా అంటూ పిల్లలకు పౌష్టికాహారం కోసం అంగన్వాడీ కేంద్రాలను ఉపయోగించుకోవాలని పిల్లల తల్లులకు సూచించారు. అలాగే అంగన్వాడి నిర్వహకులను అడగి తెలుసుకున్నారు. . తర్వాత బిజెపి పార్టీకి సంబంధించిన సీనియర్ నాయకులు కరసేవ కార్యక్రమంలో రామమందిర్ అయోధ్య లో గల బాబ్రీ కట్టడం కూల్చివేత కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు దండే లక్ష్మీనారాయణ , బొంపల్లి మొండయ్య ని పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సన్మానించడం జరిగింది. అలాగే కమాన్ పూర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆసుపత్రిలకి అందిస్తున్న వసతులు, మందులు సరిగా అందుతున్నాయ లేదా అని వైద్యాధికారి ని అలాగే రోగులతో మాట్లాడడం జరిగింది. కమాన్ పూర్ మండల లోని జూల్ల పల్లి గ్రామంలో రేషన్ షాప్ ను సందర్శించి అక్కడ నరేంద్ర మోడీ ఫోటో ఉందా లేదా అని చూడడం జరిగింది. అక్కడున్న ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని విధిగా ప్రతి రేషన్ షాప్ లో ఉంచాల్సిన బాధ్యత డీలర్ అని, కోవిడ్ నుంచి ఉచిత రేషన్ బియ్యాన్ని భారత దేశ ప్రజలందరికీ ఉచితంగా ఇస్తున్న విషయాన్ని వారికి తెలియజేయడం జరిగింది. అలాగే జూలపల్లి గ్రామంలో గల హనుమాన్ టెంపుల్ ను శుభ్రం చేసి దర్శించుకోవడం జరిగింది తర్వాత కమాన్ పూర్ మండలంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మచ్చగిరి రాము, మట్ట శంకర్, జంగపల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, బర్ల సదానందం, వడ్లకొండ తిరుపతి, చిప్పకుర్తి సతీష్, పిల్లి చంద్రయ్య, లక్ష్మణ స్వామి, పంథకని విష్వతేజ, శ్రీనివాస్, కంపెల్లి స్వరాజ్, శేఖర్, సాగర్, ఆరెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వాదం



### టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ ( కల్వకుర్తి)** : కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామనికి చెందిన పలుస రామచంద్రయ్య గౌడ్ కుమారుడు పలుస శ్రీకాంత్ గౌడ్ వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టాస్క్ సిఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో,గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలి.






### ఆల్ ఇండియా ముస్లిమ్ పర్సనల్ లా బోర్డు డిమాండ్...

### పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ...

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి:** వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు డిమాండ్ చేసింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్, డీసెంట్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం సాయంత్రం ముస్లిం సోదరులు భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా మరియు ఇతర ప్రాంతాల: నుండి వచ్చిన ప్రఖ్యాత ఇస్లామిక్ పండితులు, సమాజ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ముస్లింలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిందని, దీనివల్ల సమాజంలో ముస్లిం ఆస్తులపై ముస్లింలు హక్కులు కోల్పోయే పరిస్థితి వచ్చిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కావాలనే దురుద్దేశంతో ఈ బిల్లును తీసుకొచ్చిందని, దీనివల్ల దేశంలో లాభం కంటే నష్టమే ఎక్కువ అని అన్నారు. ఈ బిల్లును పార్లమెంట్లో, రాజ్యసభలో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదం తెలపడంలో కనీసం ముస్లిం మత పెద్దల సూచనలు తీసుకోకుండా ఏకపక్షంగా బిల్లును ఆమోదించారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముస్లిం సమాజం మేలుకొని ఈ బిల్లుని రద్దు చేసే వరకు తమ ఆందోళనను కొనసావిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అవసరమైతే ఈ బిల్లు రద్దు కోసం న్యాయ పోరాటం కూడా చేస్తామని, భారత రాజ్యాంగం పట్ల, న్యాయవ్యవస్థ పట్ల తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ సాదిక్ మొహియుద్దీన్ ఫహీమీ,మౌలానా ఫయాజ్ అహ్మద్ రషాది, షేక్ రుక్నుద్దీన్ ,ముఫ్తీ మజహర్ ఖాస్మీ, ఉస్మాన్, ఫక్రుద్దీన్, ముఫ్తీ సయ్యద్ నవీద్ సైఫ్ హుస్సామీ, అతీకుర్ రెహమాన్, తాంద్ర సదానందం, పట్టణానికి చెందిన ముస్లిం పతపెద్దలు, రాజకీయ విశ్లేషకులు, ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

### హనుమాన్ జయంతి బందోబస్తు ఏర్పాటును పరిశీలించిన ఎస్పీ

### చింతల ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎస్పీ శ్రీ రావుల గిరిధర్



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**సాంప్రదాయ నృత్యాలతో శోభయాత్రనిర్వహించుకోవాలని హిందూవాహిని, బజరంగ్ దళ్ కార్యకర్తలకు జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ పిలుపునిచ్చారు.


హనుమాన్ జయంతి సందర్భంగాశనివారం జిల్లా కేంద్రంలోని చింతల్ హనుమాన్ దేవాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ బందోబస్తు ఏర్పాటును పరిశీలించి దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...వనపర్తి జిల్లాలో హనుమాన్ జయంతి శోభాయాత్రలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని అందుకు పోలీసు శాఖ నుండి పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. శోభాయాత్ర సమయంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు కచ్చితంగా వాలంటీర్స్ ఏర్పాటు చేసుకుని ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ముందుగా జిల్లా పరిధిలో ఎక్కడ శోభయాత్ర ఊరేగింపు చేస్తున్నారు పోలీస్ పర్మిషన్, (సమాచారం) తో నిర్వహించుకోవాలని అందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పెద్దలు, చిన్న పిల్లల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని పెద్ద సౌండ్ వచ్చే డీజే లను అనుమతించేది లేదని లౌడ్ స్పీకర్లను, బ్యాండ్, డోలు లను, సంప్రదాయ నృత్యాలు ఉపయోగించుకోవాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాలో ఒక మతాన్ని కించపరుస్తూ పోస్టులు చేయరాదని ఎవరికి ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే తప్పనిసరిగా సంబంధిత లోకల్ పోలీసులకు, డయల్100 కి సమాచారం ఇవ్వాలని వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియాలో ఒక సమాచారని షేర్ చేసే ముందు జాగ్రత్తగా షేర్ చేయాలని సూచించారు. ప్రస్తుతం కొత్త టెక్నాలజీ ఉన్నందున కొంతమంది కావాలని ముఖాలను మార్చి తప్పుడు పోస్టులు సృష్టిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని అలాంటి వారిపై పూర్తిస్థాయిలో జిల్లా స్థాయిలో సోషల్ మీడియా కంప్లైంట్ సెల్ ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి వ్యక్తుల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. శోభయాత్రలో ఎలాంటి అలజడి సృష్టించాలని చూసిన అట్టి వ్యక్తులు ఎలాంటి వారైనా చట్ట ప్రకారం పక్కా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు బాధ్యులుగా ఉత్సవ కమిటీ సభ్యులు ఉంటారని తెలిపారు. ప్రజలంతా కులమతాలకతీతంగా తమ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని అందుకు పోలీస్ వారి పూర్తి సహకారం ఉంటుందని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు శాఖకు పూర్తిగా సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సాయిధ దళ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, సిసిఎస్ సిఐ రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, గోపాల్పేట ఎస్సై నరేష్, వనపర్తి రూరల్ ఎస్సైజలేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు. వివిధ మండలాల విశ్వహిందు పరిషత్, బజరంగ్, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

### ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి

### ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ



**అగ్నిధార న్యూస్ (రామగుండం) :** గోదావరిఖని చౌరస్తా లో ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక 20ఏప్రిల్, 2025 నా నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ కరపత్రాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో శనివారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్ లు ముడిమడుగుల మల్లన్న, మాట్లాడుతూఅడవులలోని కొట్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం,, గ్రీన్ హంట్,ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో బాగాంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణుకవ మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు.

దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు.భూమి, భూక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన ఇంద్రవెల్లి పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుంది. ఈ సభకు వక్తలుగా వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సి ఎల్ సి ,రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ యం ఎల్ ఏ ,కూనంనేని సంబశివరావు, సి ఎల్ సి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. నారాయణ రావు, సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ యం ఎల్ ఏ గుమ్మడి నర్సయ్య, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కె.విశ్వనాథ్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి పాల్గొంటారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన,విద్యార్థి నాయకులు పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి ప్రధాన కార్యదర్శి . రాజన్న ఆదివాసి హక్కుల పోరాట సాధన కమిటీ కన్వీనర్ ముని మడుగుల. మల్లన్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీపతి రాజగోపాల్, ఐ ఎఫ్ టి యు. రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్. విరసం నాయకులు , బాలసాని రాజన్న, పిట్టల వెంకటి మాల సంఘం గౌరవ అధ్యక్షులు, సంబోధి మల్లయ్య కే నరసయ్య యు. కొమురయ్య. ఎన్. నరేష్. జి వెంకటేశ్వర్లు. లింగన్న. తెలంగాణ సింగరేణి

# అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం



### పోషణ లోపం నుంచి విముక్తం చేస్తామని ప్రతిజ్ఞ

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:**వనపర్తి పట్టణం భగత్ సింగ్ నగర్ అంగన్వాడి కేంద్రంలో జాతీయ పోషణ మాసం సందర్భంగా గర్భిణీలు, పిల్లలు, బాలికలు మహిళలకు, ఆకుకూరలతో భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంల సూపర్వైజర్ సత్యమ్మ మాట్లాడుతూ.. గర్భవతులు, బాలింతలు, బాలికలు సెనగలు అలచందలు గుడ్లు పల్లీలు బెల్లం కాయగూరలు ఆకుకూరలు పాలు గుడ్లు తీసుకోవడం ద్వారా పోషణ లోపంనుంచి విముక్తికావచ్చన్నారు. 'పోషణ లోపం నుంచి విముక్తం పొంది, ఆరోగ్యవంతులను చేసేందుకు సమిష్టి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ ఈశ్వరమ్మ, ఏఎన్ఎం చంద్రమ్మ, ఆశా వర్కర్ శ్రీదేవి, ఆయా అలివేల తదితరులు పాల్గొన్నారు.

# అటకెక్కిన ఆరు గ్యారంటీలు

### మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ లో ఈనెల 27న నిర్వహిస్తున్న రాజతోత్సవ బహిరంగసభ కు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసి చలో వరంగల్ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 హామీల్లో అర హామీ కూడా పూర్తి చేయలేదని 423 పథకాలు మేనిఫెస్టోలో పెట్టి ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా 420 ప్రభుత్వంగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విరక్తి చెంది ఉన్నారని ఓట్లు ఎప్పుడు వస్తాయా అని ఎదురుచూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ దృష్ట పరిపాలన నుండి విముక్తి కోరుకుంటున్నారని, ఈనెల 27న తలపెట్టిన బహిరంగ సభకు భారీ ఎత్తున జన సమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. సభ అనంతరం వచ్చే నెలలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ,మండల, జిల్లా కమిటీలను వేసి వాటిని పటిష్టపరుస్తామని జైపాల్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ యడ్మ సత్యం తదితరులున్నారు.

# ప్రతి ఒక్కరూ ప్రణాళికతో ఫలితాలు సాధించాలి



### ఎం వి ఎస్ ఆర్ చైర్మన్ విజయ్ మోహన్ రావు

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** ప్రతి ఒక్క విద్యార్థి తన విద్యార్థి దశలోనే తన కెరియర్ పై ఒక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఎస్వీఎంఆర్ డిగ్రీ కళాశాల చైర్మన్ విజయ్ మోహన్ రావు అన్నారు. ఈరోజు వాపర్తి పట్టణంలోని మారంబాలేశ్వరయ్య గార్డెన్లో ఎస్వీఎంఆర్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు ఇపుడు వున్న పోటీ ప్రపంచం లో విజయం సాదించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ పై దృష్టి పెట్టాలని, అందరు ఉన్నత స్థాయికి చేరుకోవాలని అదేవిధంగా తల్లి తండ్రులను గౌరవించాలని తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షన, హార్డవర్క్ తో చదివితే అతి చిన్న వయసులోనే ఉద్యోగం సంపాదించవచ్చును ముఖ్యంగా ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు బాగా చదువుకొని కళాశాల కు మీ తలితంద్రులకు మంచి పేరు తీస్కారవాలని కోరారు. ఇట్టి ఈ కార్యక్రమం లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ సంస్కృతిక కార్యక్రలలో పాల్గొని అలరించారు అదేవిదంగా వార్షికోత్సవం లో భాగంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు..ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్స్ చందపాషా, చెంద్రమౌళి, రవి కిరణ్ , అధ్యాపకురాలు వారణసి కల్పన,దివ్య కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేసారు.

# భూ కంపం వస్తుందన్న వదంతులపై అధికారులు ప్రజలకు క్లారిటీ ఇవ్వాలి



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** తెలంగాణ రామగుండంలో భూ కంపం వస్తుందన్న వదంతులపై జిల్లాకలెక్టర్ తోపాటు సింగరేణి ఉన్నత అధికారులు వివరణ ఇవ్వాలని స్వేచ్ఛంద ప్రజా సంఘాల బాధ్యులు కోరారు. శనివారం గోదావరిఖని మార్కండేయ కాలనీ లోని స్నేహ సాహితీ గ్రంథాలయం లో జరిగిన సమావేశంలో పాల్గొన్న పర్యావరణ వెత్త ఉమామహేశ్వరరావు, స్నేహ సాహితీ గ్రంథాలయం వ్యవస్థాపకుడు ఏలేశ్వరం వెంకటేశ్ రామగుండం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిల్లి రాజమౌళి వారు మాట్లాడుతూ భూకంపం వస్తుందన్న సోషల్ మీడియాలో వస్తున్న వదంతులపై ప్రజలు తీవ్ర ఆందోళనతోనూ మరియు అనుమానం తోనూ బాధపడుతున్నారని కొందరు ఊరు నుండి కొన్ని రోజులు బయట ప్రాంతంలో ఉండాలన్న ఆలోచన కూడా చేస్తున్నారని దీనిపై ప్రజలందరికీ అనుమానాలు భయాలు పోయేలా స్పష్టత ఇవ్వాలని కోరారు జిల్లా కలెక్టర్ , మున్సిపాలిటీ కమీషనర్ , సింగరేణి అధికారులు వెంటనే వివరణ ఇచ్చి భయాలు అనుమానాలు పోయేలా చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ప్రకాశ్ రెడ్డి పోచయ్య లక్ష్మీ నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు

# పీ-4తో పేదల జీవితాల్లో మార్పు

## ప్రతి కుటుంబ ఆదాయాన్ని పెంచడానికి చర్యలు

### 11వ డివిజన్ లో రూ.50 వేలు విలువ చేసే ప్లాట్ ఫారం రిక్షా, తోపుడుబండ్ల ఉచితంగా అందజేసినలి లిఎమ్మెల్యే గద్దె రామమోహన్



విజయవాడ, : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉగాది సందర్భంగా ప్రవేశపెట్టిన పీ-4 ద్వారా రాష్ట్రంలోని పేదల జీవితాల్లో మార్పు వస్తుందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ చెప్పారు. శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ లోని పటమట హైస్కూల్ రోడ్డు, రైతు బజార్ ఏరియాలలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. ప్రజా సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాల్సిందిగా ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. అనంతరం డివిజన్ లోని నిరుపేద కుటుంబాలకు చెందిన ముగ్గురు పార్టీ కార్యకర్తలకు రూ.50 వేలు విలువ చేసే ప్లాట్ ఫారం రిక్షా, రెండు తోపుడు తోపుడు బండ్లను గొర్రెల ఆదిలక్ష్మి, దేవరకొండ శ్రీను, గొర్రెల అచ్చయ్య లకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి వీరికి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన పీ-4 ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఒక్క పేదవారికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. పేద కుటుంబాల ఆదాయ వనరులను పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలన చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్తను తయారుచేసేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. పారిశ్రామికవేత్తల సహకారంతో పేదలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబ ాబు నాయుడు ప్రతిరోజు రాష్ట్రంలోని గ్రామా ల్లో ఏ విధమైన సెక్యూరి టీ లేకుండా పర్యటిస్తూ పేదలతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుం టున్నారని చెప్పారు. నూజివీడు ,ఆగిరిపల్లి,మంగళగిరి వంటి గ్రామాల్లో పర్యటించి అక్కడి చేనేత కుటుంబాలు, చిరు వ్యాపారులతో మాట్లాడి వారి ఆదాయ వనరులను పెంచడానికి ఏమి చేయాలో వాటిని చేస్తున్నారన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనల సందర్భంగా ప్రజలను రోడ్లపైకి రానివ్వకుండా ఆయన వెళ్లే దారిలో పరదాలను కట్టి చెట్లను నరికేసి, చిరు వ్యాపారులను తొలగించి,ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేసే వారని చెప్పారు. అందువల్లనే గత ఎన్నికల్లో ఆయనకు రాష్ట్రంలోని ప్రజలు జగన్ కు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలు సందర్భంగా ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా పర్యటిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారని చెప్పారు. పీ-4 ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి మేలు జరుగుతుందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశారని, మహిళలు ఈ సంఘాలలో సభ్యులుగా చేరి బ్యాంకుల నుంచి లక్షల రూపాయల రుణాలను తీసుకొని ఆర్థికంగా ఇబ్బందులు లేకుండా చేసుకున్నారని చెప్పారు. పేదల సంక్షేమం తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యమని తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు కోనేరు రాజేష్ మాట్లాడుతూ పేదల జీవనోపాధి కోసం ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో ప్లాట్ ఫారం రిక్షా, తోపుడు బళ్లను కొనుగోలు చేసి ఉచితంగా వారికి అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. వీరు జీవనోపాధి చేసుకుని కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లో ఈ విధంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సహాయకార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాలడుగు ప్రసాద్, జాస్తి సురేష్, కొలసాని నాగమణి, గొల్లపూడి గేశ్వరరావు, దేవరపల్లి ఆంజనేయులు, పామర్తికిషోర్, బంగారు మురళి, కాటూరి సుబ్రహ్మణ్యం, యలమంచిలి ప్రసాద్, సుబ్రమణ్యం, వల్లూరు సాంబశివరావు, వి.సుగుణ, కె.మాలతి తో పాటుగా కూటమి పార్టీలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేదం ధర్మ మార్గాన్ని సూచిస్తుంది..



### విజయవాడలో ఘనంగా వేద అధ్యయన పరీక్ష

**విజయవాడ, :** వేదం ధర్మ మార్గాన్ని సూచిస్తుందని, వేదమే అన్నిటికీ ఆధారం అని రాఘవ నారాయణ శాస్త్రులు స్మారక వేద పరిషత్ గౌరవాధ్యక్షుడు పరమ హంస బ్రహ్మేంద్ర సరస్వతి అన్నారు. గాంధీనగర్‌లోని సత్యనారాయణ స్వామి దేవస్థానం నందు శనివారం జరిగిన వేద అధ్యయన విద్యార్థి ప్రోత్సాహక సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్రహ్మేంద్ర సరస్వతి వేద పరీక్ష విధానం గురించి వివరించారు. సమాజం అంతా వేదాల చుట్టూ ఉన్నదని, ధర్మ మార్గాన్ని వేదం సూచిస్తుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ వేదాలను అభ్యసించి మంచి మార్గాన నడవాలన్నారు. విజయవాడ నగరంలో వంశ పారంపర్యంగా వేద విద్యార్థి ప్రోత్సాహక కార్యక్రమం జరగడం అభినందనీయం అన్నారు. సంస్థ అధ్యక్షుడు కుందా రామనారాయణ మాట్లాడుతూ, వేద విద్య అంతరించి పోకుండా వంశ పారంపర్యంగా అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఏటా వేద పరీక్షను విజయవాడ వేదికగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వేద పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ప్రోత్సాహకంగా రూ.3 వేల నుండి రూ.10 వేల వరకు ఉపకార వేతనాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. నగరంలో జరిగిన వేద పరీక్షకు వంద మందికి పైగా కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలు, ప్రకాశం జిల్లాల నుండి వచ్చారని తెలిపారు. కార్యక్రమంలో నగర మాజీ మేయర్ జంద్యాల శంకర్, కార్యదర్శి అద్దేపల్లి పర్వతవర్ధన్, కోశాధికారి రెమెల్ల వెంకటేశ్వర్లు, నగర ప్రముఖులు లోకనాథ్ శర్మ, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం అంతా వేద ధ్వనితో ప్రతిధ్వనించింది.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుంది........గోపు సత్యనారాయణ

మచిలీపట్నం : తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని, ప్రతి కార్యకర్తకు బలం, బలగం టిడిపి సభ్యత్వమేనని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. కానూరు, పెదపట్నం, గ్రామాలలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని క్లస్టర్ ఇంచార్జి శేషగిరితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 4 కోట్ల మంది ఉంటే అందులో కోటి మందికి పైగా టిడిపి సభ్యత్వాలు కలిగి ఉండడం గొప్ప విషయం అన్నారు.టిడిపి సభ్యత్వం నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్తకు సభ్యత్వ కార్డు అందించేవిధంగా తెలుగుదేశం పార్టీ కార్యాచరణ రూపొందిస్తుందని, అధిక మొత్తంలో సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. కార్యకర్తలకు గుర్తింపు,గౌరవం ఇచ్చే విధంగా సభ్యత్వ కార్డును రూపొందించారన్నారు.పార్టీ ఎల్లవేళలా కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. యువ నాయకులు నారా లోకేష్ కార్యకర్తలు అందరికీ అండదండలుగా ఉంటారన్నారు.పార్టీ సభ్యత్వ నమోదు పొందిన కార్యకర్తకు, ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల ప్రమాద బీమా చెల్లించేందుకు రూప కల్పన చేసింది పార్టీ యువ నాయకులు మంత్రి నారా లోకేష్ అని అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలన్నారు. ఎం. నాగేశ్వర రావు ,జి. రవి, డి. విజయ్ కుమార్, సిహెచ్ సత్యనారాయణ, పి. రాము, బి. ఏడుకొండలు, ఎం.కృష్ణ, కె. కాంతారావు, మరియన్న,శ్రీనివాస రావు ,కె. శ్రీనివాస రావులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు..



శంషాబాద్ ఏప్రిల్13 : శంషాబాద్ మండల పరిధిలోని చౌదరి గూడ గ్రామంలో శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. గ్రామంలో హిందూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు. పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో టిఎంఆర్ ప్రభంజనం









### అత్యధిక మార్కులు,అత్యుత్తమ ఫలితాలతో జయకేతనం.

చిట్టమూరు మేజర్ న్యూస్

:పభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియల్ 2025 మొదటి,ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో తిరుపతి జిల్లా,చిట్టమూరు మండలం,కొత్తగుంటలోని టిఎంఆర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.సీనియర్ ఇంటర్ లో 1000 మార్కులకు గాను 982 మార్కులతో సత్తా చాటారు.ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో కె కీర్తన 982/1000 మార్కులతో టాపర్ గా నిలిచారు.ఈ నాని 980 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 84 మంది విద్యార్థులకు గాను 80 మంది పాసై 95 శాతం ఉత్తీర్ణత సాధించగా,మరో 21 మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించారు.సీనియర్ బైపీసీ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించగా కె చండీశ్వరి 932/1000 మార్కులతో బైపీసీలో టాపర్గా నిలిచారు.మరో 6మంది విద్యార్థులు 850 కి పైగా మార్కులు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం 470 మార్కులకు గాను బి దీపిక 455 మార్కులతో టాపర్గా నిలవగా,మరో 11 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి తెలియజేశారు.అత్యధిక మార్కులు సాధించి మండలంలోని మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి,డైరెక్టర్ విజయలక్ష్మి,ప్రిన్సిపల్ రహంతుల్లా లు అభినందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.అత్యుత్తమ ఫలితాల సాధనకు పని చేసిన ఉపాధ్యాయు లను అభినందించారు.కార్పొరేట్ కళాశాలలకు దీటుగా తీర ప్రాంతంలో అత్యధిక మార్కులు, అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న టిఎంఆర్ విద్యాసంస్థలు క్రమశిక్షణ, అత్యుత్తమ బోధనతో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధనకు కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి తెలియజేశారు.

## మా కుమారుడు రిసెప్షన్ ఫంక్షన్ కి రండి మాజీ ఉపరాష్ట్రపతికి రిసెప్షన్ పత్రిక అందుచేత



( నాగలాపురం) ఏప్రిల్ 12 మా కుమారుడు రిసెప్షన్ ఫంక్షన్ కి హాజరై దీవించాలని నాగలాపురం మండలం నాగలాపురం పంచాయతీకి చెందిన బిజెపి పార్టీ రాష్ట్ర మాజీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మరియు పల్లి కొండేశ్వర స్వామి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు సెల్వం భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు రిసెప్షన్ పత్రికను అందించి ఆహ్వాన పలికారు శనివారం తిరుపతికి విచ్చేసిన భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును సెల్వం మర్యాదపూర్వక కలిసి మే నెలలో చెన్నైలో జరిగే తన కుమారుడు రిసెప్షన్ ఫంక్షన్ కి తప్పకుండా రావాలని ఆహ్వానించడం జరిగింది ఎందుకు మాజీ ఉపరాష్ట్రపతి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు

## ప్రభంజనం ఇంటర్ ఫలితాల్లో శ్రీ వేమ విద్యార్థుల ప్రభంజనం.



నాయుడుపేట. : రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో నాయుడుపేట పట్టణంలోని శ్రీ వేమ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా శ్రీ వేమ జూనియర్ కళాశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో కళాశాల డైరెక్టర్ పి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు. శ్రీ వేమా జూనియర్ కళాశాల స్థాపించిన 31 సంవత్సరాలుగా తమ కళాశాల విద్యార్థులు స్టాండర్డ్ ఫలితాలను సాధిస్తూ చరిత్ర సృష్టిస్తున్నారని తెలియజేశారు. 31 సంవత్సరాల్లో తమ కళాశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లో రాణిస్తున్నారని తెలియజేశారు. ఉత్తమ ఫలితాలకు,అత్యుత్తమ శిక్షణకు శ్రీ వేమ జూనియర్ కళాశాల ల్యాండ్ మార్క్ అయిందన్నారు. క్రమశిక్షణతో, సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను అందించడం ద్వారా తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలియజేశారు. నేడు విడుదలైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఎం జస్వంత్ 982 మార్కులు, కే శ్రావణ్ కుమార్ రెడ్డి 982, కే సాయి హాసిని 981, కే తనిష్క 980, కే స్వప్న 975, పి రోహిణి 974, జి భాగ్యశ్రీ 973, పి చరణ్ తేజ 973, ఎస్ తనుజ 972, బి లక్ష్మీ ప్రసూన 971, పి యమునా యశస్వినీ 971, పి వర్ష 971, ఎం చంద్రపియా 971, పి చరణ్ తేజ 969, ఎంపీ దాత్రి శ్రీ 963, డి ముఖేష్ 963, ఇ మధుమతి 961, ఆర్ యోగానంద్ కార్తీక్ 959, యు ముని చైతన్య 958, కే యశ్వంత్ 957, కే లికిత 956, జి ధరణి కుమార్ 952, ఇ లేఖ శ్రీ 952, ఎస్ చంద్రిక 952, ఎం శైలజ 950 మార్కులు సాధించారని తెలియజేశారు. బైపీసీ గ్రూపులో కె నందితా చౌదరి 961 మార్కులు, పి తేజ చరణ్ 931, ఎం శాంభవి 930 మార్కులు సాధించినట్లు తెలిపారు. సీఈసీ గ్రూపులో జి అరుణ 795 మార్కులు, ఎం వర్షిత 784, పి శివకుమార్ 765 మార్కులు సాధించారన్నారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీ గ్రూపులో వి శ్రీ హాసిని 465 మార్కులు, వి నేహా శ్రీ 465, వి శ్రీహర్షిణి 463, బి తేష్ణశ్రీ 461, వై కీర్తన 461, సిహెచ్ సుప్రియ 461, ఆర్ సిరి 460, టి ముని పుష్యంత్ 460, ఎస్ అఖిల 459, కే అక్షయ 459, ఎస్ నాగశ్రీ చరిత 458, టి అక్షయ 458, వై హేమ తేజ 458, బి సాయి శ్రావణి 457, టీ గురు శృతి 456, ఏ వేణు 456, బి మౌనిష్ 455, బి శ్రేయ 455, ఎం ముని రాజా 455, ఏ ముని తనుజ 455, కే జాహ్నవి 453, జి మహిత 451, కే పద్మజ 450, పి గురు సృజన్ 445, బి రుషిత 445, ఓ హిమబిందు 442, ఎస్ కారుణ్య హాసిని 441, ఎస్ వి ఎల్ మౌనిక 441 మార్కులు సాధించారని తెలియజేశారు. అలాగే బైపిసి గ్రూపులో షేక్ అఫ్రా అంజుమ్ 419 మార్కులు సాధించారని తెలిపారు. ఎం ఇ సి గ్రూపులో టి ఐశ్వర్య 455 మార్కులు సాధించారన్నారు. సీఈసీ గ్రూపులో మునిగంగాధర్ 450 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారని తెలియజేశారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు.

## కట్టా సుధాకర్ రెడ్డి కి మేనకూరు అంబేద్కర్ యూత్ ఆహ్వానం.



: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేయాలని కె ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత కట్టా సుధాకర్ రెడ్డి కి మేనకూరు అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నాయకులు శనివారం ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ సందర్భంగా కట్టా సుధాకర్ రెడ్డి మాట్లాడారు.భావి భారత పౌరుల భవిష్యత్తును తీర్చిదిద్దడం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ ఫలాలు అణగారిన వర్గాలకు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.కుల వివక్ష, అంటరానితనం,లను రూపుమాపి సమసమాజ స్థాపన కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారని తెలియజేశారు.ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా యువత అడుగులు వేయాలన్నారు.మేనకూరులో ప్రతి వేట ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ నేపథ్యంలో సోమవారం జరిగనున్న అంబేద్కర్ జయంతి వేడుకలకు తనను ఆహ్వానించిన మేనకూరు అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనకూర్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నాయకులు అంకయ్య,చంద్ర,హనుమంతు డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## అరవపాలెం ప్రభుత్వ పాఠశాలలో ఘన విజయం సాధించిన విద్యార్థులు...





చిట్టమూరు ఏప్రిల్ 12 ధ. : శని వారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో చిట్టమూరు మండలం,అరవపాలెం శ్రీ సన్నారెడ్డి బాలకృష్ణారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సత్తాచారు. సీనియర్ బైపిసి,ఎంపీసీలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, జూనియర్ బైపీసీలో ఏడు మంది విద్యార్థులకు గాను ఐదు మంది పాసై 71.4శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ ఎ ప్రభావతి తెలిపారు.సీనియర్ ఇంటర్లో 764 మార్కులతో సఫీక కళాశాల టాపర్ గా నిలవగా,కె పూజిత 757 మార్కులు,ఎస్కే షాహిన 711 మార్కులు సాధించారు.సీనియర్ ఎంపీసీలో అనూష 763 మార్కులు సాధించారు.జూనియర్ బైపీసీలో ఈశ్వరమ్మ 365 మార్కులతో టాపర్ గా నిలవగా,యాస్మిన్ 343,జాకీర 342

## ఇంటర్ ఫలితాల్లో శ్రీ సాయి ప్రతిభ కళాశాలల విజయ ప్రభంజనం...



**లింగపాలెం ఏప్రిల్ 12( ):** ఏలూరు జిల్లా , లింగపాలెం మండలం ధర్మాజీగూడెం లో శ్రీ సాయి జూనియర్ కళాశాల మరియు శ్రీ ప్రతిభ కళాశాల లో, శనివారం నాడు ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో విజయ దుందుభి మ్రోగించారు , దీనిలో భాగంగా ద్వితీయ సంవత్సరం లో అన్నవరపు సునీత 1000 మార్కులకు గాను 978 మార్కులు ప్రథమ సంవత్సరం లో వేల్పుల జాహ్నవి 470 మార్కులకు గాను 457 మార్కులు మరియు ఇంటర్ ప్రథమ సంవత్సరం 74 శాతం ఉత్తీర్ణత సాధించగా , ద్వితీయ సంవత్సరం 78 శాతం ఉత్తీర్ణత సాధించారు , ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని , విధ్యార్ధులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కోసూరి నరసింహారావు , డైరెక్టర్ కోసూరి సుజాత కుమారి , ప్రిన్సిపాల్ డల్లి రత్నారావు మరియు అధ్యాపకులు అభినందించారు.

## గూడూరు వివాహ వేడుకల్లో పాల్గొన్న కూటమి నాయకులు



**(గూడూరు మీ ) :** ఈరోజు గూడూరు మండలం తుమ్మలపాలెం తోట ఉదయ భాస్కరరావు ఏకైక కుమార్తె వివాహంలో పాల్గొని నూతన వధూవరుని ఆశీర్వదిస్తున్న మాజీ డిప్యూటీ స్పీకర్ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ బూరగడ్డ వేదవ్యాస్ గూడూరు మండలం మాజీ జెడ్పిటిసి శ్రీ బూరగడ్డ శ్రీ కుమార్ జనసేన జనరల్ సెక్రెటరీ బత్తిన హరిరామ్ కొరియర్ శ్రీను మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు'

# ఉద్యోగుల ప్రయోజనాలే ముఖ్యం






### రెవిన్యూ అకాడమీ ఏర్పాటు
### ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు డిమాండ్

**కాకినాడ ఏప్రిల్ 12(:** ఉద్యోగుల ప్రయోజనాలే ముఖ్యంగా తాము పనిచేస్తూ ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తామని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. రెవెన్యూ వ్యవస్థలో వస్తున్న మార్పులు, నూతన సాంకేతికతను తెలియజేసేందుకు రెవెన్యూ ఉద్యోగులకు కోసం ఒక రెవెన్యూ అకాడమీ ఏర్పాటు చేసి వారికి తగు శిక్షణను ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. తాము పిఅర్సి కోసం పోరాటం చేస్తున్నామని తక్షణమే పిఆర్సి కమిషనర్ను నియమించాలని దీనికి ఎటువంటి ఖర్చు ప్రభుత్వానికి అదనంగా అవ్వదని ఆయన చెప్పారు. శనివారం కాకినాడలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ అసోసియేషన్ భవన్లో బొప్పరాజు రెండు రోజుల పర్యటన నిమిత్తం కాకినాడకు వచ్చారు శుక్రవారం తహశీల్దార్లకు సంబంధించి రెవెన్యూ ఉద్యోగులపై సమీక్ష నిర్వహించగా శనివారం అన్ని శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విలేకరులతో సమావేశం నిర్వహించారు

ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను వేగంగా పనిచేయాలని ప్రభుత్వం పారదర్శంగా పనిచేయాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. అన్ని శాఖలలో ప్రభుత్వానికి రెవెన్యూ చాలా కీలకమైందని ఇందులో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు క్రింది స్థాయి వారు లేకపోవడంతో పనులు ఆలస్యమై ప్రజల్లో తమ శాఖకు చులకన భావం ఏర్పడిందన్నారు. మారే చట్టాల పైన శిక్షణ ఇచ్చేందుకు రెవెన్యూ అకాడమీ ఏర్పాటు చేసి ఇలా ప్రతి ఆరు నెలలకు ఒకసారి విఆర్ఓ, ఆర్ఐ, డిప్యూటీ కలెక్టర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. రెవెన్యూ కార్యాలయాల నిర్వహణకు ప్రభుత్వం నెలకు 200 రూపాయలు ఇస్తుందని, అలాగే వాహన నిమిత్తం 15 వేల రూపాయలు, ప్రోటోకాల్కు అసలు నిధులే విడుదల చేయట్లేదని చెప్పారు. అలాగే వివిధ కారణాలు రీత్యా కోర్టు కేసులకు తహశీల్దార్ హాజరైనప్పుడు సుమారు 5 మందిపై ప్రతివాది కేసు నమోదు చేస్తారని వారి కోసం మరో 50 వేలు ధరావత్తు కట్టాలని వీటిని ప్రభుత్వం ఇవ్వటం లేదన్నారు. రాష్ట్రంలో 15వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఉంటే వారిలో 2వేల మాత్రమే రెగ్యులర్ చేశారని మిగిలిన వారు చాలా ఆందోళనలో ఉన్నారన్నారు. అలాగే ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తొలగిస్తారేమోనన్న భయములో ఉన్నారని అందువల్ల వారికి భరోసా కల్పించాలన్నారు. ఆప్కాస్ ద్వారా నియామకం పొందిన వారికి ఏజెన్సీ మార్పు చేస్తారేమోనని ఆందోళనగా ఉన్నారన్నారు. వారికీ కూడా ఉద్యోగులకు భరోసా కల్పించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఐఆర్ ఇవ్వాలని, మూడు డిఎలు ప్రస్తుతం పెండింగ్ ఉన్నాయని అంతకు ముందు ప్రభుత్వంలో ఆరు పెండింగ్లో ఉన్నాయన్నారు. అలాగే గత అక్టోబర్ నెల నుంచి గ్రాడ్యుటీని ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. రిటైర్ అయిన ఉద్యోగులకు ముందుగా గ్రాట్యుటీ ఇవ్వాలని ప్రభుత్వానికి బొప్పరాజు సూచించారు. ఆర్టీసీ ఉద్యోగులకు రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారు కార్పొరేషన్లో ఉన్నామా ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నామా అనే రీతిలో ఆందోళనకరంగా ఉన్నారన్నారు. ప్రభుత్వాన్ని అడిగితే ఆర్టీసీ కార్పొరేషన్ అడగమని కార్పొరేషన్ని అడిగితే ప్రభుత్వానికి అంటూ వారి సమస్యలను దాటే వేస్తున్నారని బొప్పరాజు చెప్పారు.

ఈ సమావేశంలో రెవెన్యూ సర్వీసెస్ రాష్ట్ర అధ్యక్షుడు పితాని త్రినాధరావు, ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర అసోసియేట్ చైర్మన్ టీవీ ఫణి పేర్రాజు, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంసాని శ్రీనివాసరావు, ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిఎస్ఎస్ఎన్వీ శాస్త్రి, రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, ఏపీ జేఏసీ అమరావతి కాకినాడ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్వివిఎస్ఆర్కే దుర్గాప్రసాద్, రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ కాకినాడ జిల్లా శాఖ కార్యదర్శి ఎస్ రామ్మోహన్, ఉమెన్స్ వింగ్ చైర్మన్ సిహెచ్ సంధ్యారాణి, ప్రధాన కార్యదర్శి పి శిరీష తదితరులు పాల్గొన్నారు.

# హిందూ మతోన్మాదానికి అంబేద్కర్ ఓ సవాల్



స్వాతంత్ర్య భారతదేశం అంబేద్కర్ 134వ జయంతి జరుపుకోవటానికి సిద్ధమవుతున్న సందర్భంలో ఒక పక్కపార్లమెంట్ సాక్షిగా జరిగిన ఘోర అవమానం.మరోపక్క ఆయన ఎన్నడూ లేనంత ఎత్తుకు ఎదిగినట్లు కనిపిస్తున్నది.అనేకముఖ్య ఘట్టాల్లో, ఉద్యమాల్లో నవభారత నిర్మాణం, ప్రజాస్వామ్యం, సామాజిక రుగ్మతలు లేని దేశం కోసం అంబేద్కర్ కృషి చేశారు. ఆయన జీవితానుభవంలో గుర్తించిన సామాజిక సమస్యలు, ఉద్యమాలు, అధ్యయనం, ఆలోచనలను ప్రయోగాత్మకంగా పరిశీలించాలి. భారత సమాజం గురించి ఆయన లోతుగా పరిశీలన చేసి లేవనెత్తిన అనేక ప్రశ్నలు నేటికీ సజీవంగా నిలిచి ఉండటం,ఆయన కృషిని,ప్రాధాన్యతని నేటికీ గుర్తు చేస్తున్నాయి.1871 ఏప్రిల్ 14వ తేదీన మధ్య భారతదేశంలో మౌ అనే ప్రాంతంలో, మత భావాలను విశ్వసించే,పేద మెహర్ కుటుంబంలో భీమ్ రావ్ అంబేద్కర్ జన్మించారు.పాఠశాల విద్యాభ్యాసం సతారాలోను, కళాశాల విద్యాభ్యాసం ముంబైలోను పూర్తిచేసిన అంబేద్కర్ 1913-17లో కొద్దికాలం పాటు బరోడా మహారాజు దగ్గర సేవలందించారు.లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ కొలంబియా విశ్వవిద్యాలయంలో, గ్రేస్ ఇన్ బాక్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్య నభ్యసించిన ఈ నవయువకుడు ఆనాటి సమకాలీన రాజకీయ నాయకుల్లో చాలా మందికి లేనటువంటి, అమోఘమైన పాండిత్యాన్ని సంపాదించారు. సామాజిక అడ్డంకులు ముఖ్యంగా పక్షపాత వైఖరి, సామాజిక అణచివేతలు, కులపీడనలు వంటివి ఎదుర్కొని ఈ ఘనత సాధించారు. 1920లలో తొలినాళ్లకే అంబేద్కర్ ఎంఎ, పిహెచ్డి అర్థశాస్త్రంలో ఎమ్మెస్సీ,డి.ఎస్.సి, బారిస్టర్ ఎట్ లా పూర్తి చేశారు.తనకి ముప్పై ఏండ్లొచ్చేసరికే ప్రముఖ విద్యావేత్తలు, అధ్యయనకారులు తమ జీవితకాలంలో సాధించలేనన్ని నిజ జీవితఅనుభవాలను అంబేద్కర్ గడించారు. నాలుగు దశాబ్దాల తన ప్రజాజీవితంలో అనేక వివాదాస్పద అంశాలలోనూ, అధిగమించటానికి వీలు లేనటువంటి సామాజిక అంధకారంలో నుంచి వెలుతురులా ఉద్భవించారు. అలెగ్జాండర్ గోల్డెన్‌వైసర్ 1916మే నెలలో సామాజిక శాస్త్రాలపై సెమినార్ జరిపినప్పుడు, మొట్టమొదటి సారిగా అంబేద్కర్ భారతదేశంలో కులాల తీరు తెన్నులు, పుట్టుక, అభివృద్ధి అనే అంశంపై చాలా అద్భుతమైన పత్రాన్ని అందించారు. పారదర్శకత, నిజాయితీ, పట్టుదల వంటి అపూర్వగుణాలు కలిగిన ఉదారవాది డా.అంబేద్కర్. తాత్వికంగా మొదట ఆదర్శవాదం వైపు మొగ్గినప్పటికీ, అంతిమంగా బుద్ధుని సిద్ధాంతం వైపు ఆకర్షితుడయ్యారు. మార్క్సిజం పుస్తకాలను కూడా చాలా లోతుగా అధ్యయనం చేశారు. 1950లో ఆయన న్యాయశాఖ మంత్రిగా ఉండి హిందూ కోడ్ బిల్లు తెచ్చినప్పుడు, అదే జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా అంబేద్కర్‌ను దెబ్బతీశారు. అంబేద్కర్ జీవించినంత కాలం, ఆయన ప్రత్యర్ధులు, విమర్శకులు మరీ ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు, ఆయన్ను ఆ యుగంలోని వ్యూహాత్మక లక్ష్యాన్ని గుర్తించలేని వ్యక్తిగా పదేపదే అభివర్ణించేవారు.ఆ ప్రచారం బాగా ప్రాచుర్యం పొంది, ఆఖరికి మీడియా కూడా ఆయన్ను ఒక రెండో తరగతి దేశనాయకుడిగా,షెడ్యూల్డ్ కులాలకే పరిమితమైన నాయకుడిగా చిత్రీకరించింది. వస్తుగతంగా చూస్తే ఆయనంత ఉన్నత వ్యక్తి, సాహసోపేతమైన దేశ నాయకులు చాలా తక్కువమంది ఉన్నారన్నది సుస్పష్టం.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో నడిచిన స్వాతంత్ర్య పోరాటంలో దీనికి తగినంత ప్రాధాన్యత ఇవ్వబడలేదు. దేశ రాజకీయ దృక్పథంలో ఎప్పుడూ నికరంగా కేంద్ర స్థానం వహిస్తూ, తీవ్రవాద శైలితో, సామాజిక అంశాల్లో ఎటువంటి సర్దుబాటు ధోరణి ప్రదర్శించకుండా ఎన్నో ఉద్య మాలకు నాయకత్వం వహించారు అంబేద్కర్. సమాజంలోని అసమానతలు, మతాల్లో ఇమిడి ఉన్న అణచివేత ధోరణులు, సాంప్రదాయ వారసత్వాలు, మెజారిటీ సమాజం రుద్దిన విలువలను గమనించారు. అంబేద్కర్ రాజ్యాంగసభలో,రాజ్యాంగ ముసాయిదా రూపకల్పన కమిటీకి అధ్యక్షత వహించి,ప్రధాని నెహ్రూ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్‌లో కొంతకాలం ఉన్నప్పటికీ, భారత రాజకీయాల్లో కాంగ్రెసేతర, కాంగ్రెస్ వ్యతిరేక భావధారకు ఆయన్నే మనం ఆద్యుడిగా పరిగణించాలి.కానీ వాటికి భిన్నంగా హిందూ మితవాదం బాగా పైచేయి సాధించి,మెజారిటీ మతమౌఢ్యం, సామాజిక అభివృద్ధి నిరోధకత్వాలు సాగిస్తున్న రాజకీయ,సిద్ధాంత ఎదురుదాడి ప్రస్తుత దేశపరిస్థితికి అద్దం పడుతున్నాయి. అంబేద్కర్ వారసత్వాన్ని సొంతం చేసుకోవడానికి హిందూత్వవాదులు చరిత్రసారాన్ని వక్రీకరించి మరీ ప్రయత్నాలు సాగిస్తున్నారు.ఇటువంటి పరిస్థితుల్లో కులవ్యవస్థపైనా,చాతుర్వర్ణ, సనాతన ధర్మాల పైనా ప్రతిఒక్కరూ పోరాడాలి. అంటరానితనాన్ని మార్పు లేకుండా యధాతథంగా నిలిపి ఉంచే సామాజిక దొంతరలపైనా హిందూ ధర్మశాస్త్రాల ఆధిపత్యం వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలపై నేడు ఉద్యమించాలి. ప్లాటో రిపబ్లిక్ ఏ కారణం వల్ల వైఫల్యాన్ని ఎదుర్కొందో,సరిగ్గా అదే కారణం మూలంగానే చాతుర్వర్ణ వ్యవస్థ కూడా తప్పని సామాజిక తిరుగుబాటుదారుడైన,ఈ పీడిత వర్గ మేధావి హెచ్చరించారు.

ఈ దుర్మార్గ వ్యవస్థ మూలంగా హిందువుల్లో దిగువ వర్గాలు ప్రత్యక్షంగా కార్యాచరణలోకి దిగకుండా పూర్తిగా నిస్సహాయులుగా చేయబడ్డారని అంబేద్కర్ వేలెత్తి చూపి ఇంతకంటే నీచమైన సామాజిక వ్యవస్థ మరొకటి రాబోదని హెచ్చరించారు.ఈ వ్యవస్థ ప్రజలను పరస్పర సహాయ కార్యకలాపాలు చేయనివ్వకుండా కుంటుపరిచి,వారిని నిస్సహాయులుగా,చచ్చుబడిన వారిలా చేస్తుందని తెలిపారు.ఆయన సామాజిక, ఆర్థిక,ప్రజాస్వామ్యం కోసం ఉద్యమిస్తూనే ఈ వ్యవస్థ రాజకీయ రంగంలో కలగజేసే ప్రభావాలపై దృష్టి సారించి అవిరళమైన కృషి చేశారు. ధర్మశాస్త్రాలపై ఉన్న విశ్వాసాన్ని సర్వనాశనం చేయడం,వాటి పునాదిగా గల కులపరమైన నిరంకుశత్వాన్ని నాశనం చేయడమే దీనికి వాస్తవ పరిష్కారమని అంబేద్కర్ భావించారు.ఇటువంటి విషయాల్లో గాంధీ అర్ధ శతాబ్దానికి ముందే 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ హిందూ మతానికి ఓసవాల్' అని ప్రకటించాడంటే అందులో ఆశ్చర్యమేమీలేదు. నిజంగానే ఆయన ఈనాటికీ ఒక సవాల్ గానే నిలిచి ఉన్నారు.అందువల్లనే హిందూత్వ వాదులు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కూటమికి చెందిన కొన్ని శక్తులు నేడు ఆయనను నిర్లక్ష్యం చేయలేని స్థితిలో ఉన్నాయి. సామాజిక పురోగతిని నిరోధించటానికి పూనుకున్న వారిని వ్యతిరేకిస్తూ, సామాజిక ఛాందసవాదం, అవకాశవాద రాజకీయాలపై యుద్ధాలు సాగిస్తూ 1940 దశకం చివరిలో, 1950 దశకం తొలిలో హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టే ప్రయత్నాలకు నాయకత్వం వహించారు.కానీ ఛాందసవాద శక్తులు ఆయన ప్రయత్నానికి వెన్నుపోటు పొడిచాయి.

వారసత్వం, వంశపారంపర్య పాలననూ,ఏక పార్టీ వ్యవస్థను ఆయన ద్వేషించారు.ఒకే పార్టీ ప్రజామోదమైన ప్రభుత్వాన్ని నడపటం అంటే,నిరంకుశత్వం తెరవెనుక నుండి పాలన సాగించే ఒక రూపంగా ప్రజాస్వామ్యం తయారవ్వడాన్ని అనుమతించడమే అనేది అంబేద్కర్ ప్రముఖ సూత్రీకరణల్లో ఒకటి.నిరంకుశత్వం ఎన్నికయినదయినప్పటికీ, అది నిరంకుశత్వం కాకమానదు. నిరంకుశత్వం కూలదోయబడే అవకాశం ఉండటం,దాన్ని తోక ముడిచేటట్లు చేయగల అవకాశం ఉండటం,దాని ప్రత్యర్థి పార్టీ దాని స్థానంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉండటమే నిరంకుశత్వానికి వ్యతిరేకంగా నిజమైన గ్యారంటీ అని అంబేద్కర్ హెచ్చరించారు. ఏకపార్టీ పాలన ప్రాతిపదికన గానీ,లేదా నిద్రపోయే హక్కులని నిద్రపోనీ అనే సామాజికతత్వ ప్రాతిపదికతో ఉండే రాజకీయ సుస్థిరత గానీ అంబేద్కర్‌కు గిట్టని విషయాలు. అంబేద్కర్ దూరదృష్టితో వెలిబుచ్చిన రాజకీయ భావాల్లో రెండు నేటి కాలానికి కూడా వర్తిస్తాయి.వాటిలో మొదటిది రాజకీయ స్వేచ్ఛలను ఒక గొప్ప వ్యక్తి పాదాల కింద ఉండనివ్వకండని,రెండోది రాజకీయాలలో భక్తి లేదా వీరాధన ఉంటే అది అధోపతనానికి దారి అని చెప్పారు.అందుకే రాజకీయ ప్రజాస్వామ్యాన్ని సామాజిక ప్రజాస్వామ్యంగా తీర్చిదిద్ది,వైరుధ్యాలను పరిష్కరించాలని లేకపోతే అవి ప్రజాస్వామ్య పునాదుల్ని నాశనం చేస్తాయని అంబేద్కర్ ఆనాడే హెచ్చరించారు.కాబట్టి నేడు ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సంక్షోభాలను అధిగమించేందుకు పోరాడటమే ఆయనకు నేడు మనమిచ్చే నిజమైన

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com